ఆంధ్ర సచిత్ర వార పత్రిక

చందా వివరాలు

	విదేశాలు	స్వదేశం
	రూ.పై.	రూ.పై.
మూడు నెలలకు	13.00	13.65
ఆరు నెలలకు	26.00	27.30
సంవత్సరానికి	52.00	54.60

HYDERABAD EDITION

★

హైదరాబాదు

గురువారం

11-12-1980

THE ANDHRA PATRIKA

Regd. No. H/HD 231

Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్

సంపుటం : 67

సంచిక : 247

పుటలు : 6

వెల : 35 పైసలు

ESTD. 1921 P.S. బ్రాండ్ తారపావిన్స్ 100% గ్యారంటీ వాటర్ ప్రూఫ్

లారీలకు, బస్సులకు, టాక్సీలకు, ప్యాసెంజర్లకు మీకు కావలసిన సైజులలో లభించును

వెనుపోతుల సూర్యనారాయణరావు & సన్స్ బాక్స్ నెం 135 రామచంద్రాపురం తూ.గో.జిల్లా

గల్ఫ్ ప్రాంతంలో శాంతి పరిరక్షణకు బ్రెజ్నేవ్ పంచసూత్ర పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : గల్ఫ్ ప్రాంతంలో శాంతి పరిరక్షణకు సోవియట్ యూనియన్ బుధవారంనాడు అయిదు సూచనలు చేసింది.

గల్ఫ్ ప్రాంతంలోను, దాని పరిసరాలలోని దీవులలోను ఏలాంటి సైనిక స్థావరాలు నెలకొల్పరాదని, ఆ ప్రాంతంలో అణ్వాయుధాలు అమర్చి, పెద్దపెట్టున విలయాన్ని తెచ్చిపెట్టే మరే ఇతర ఆయుధాలను కాని సమీకరించరాదని, నెలకొల్పరాదని ఒప్పందానికి రావాలని తీరింది. అమెరికా, పశ్చిమ దేశాలు, చైనా, జపాన్ నుద్దేశించి రష్యా ఈ సూచన చేసింది.

గల్ఫ్ ప్రాంత దేశాలపై బలప్రయోగం చేయడం గాని, అలా చేస్తానని బెదిరించడం గాని జరగరాదని, వాటి ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడాన్ని కూడా అంగీకరించాలని కోరింది.

ఆ ప్రాంతం దేశాలు మన్నుకున్న విబంధాలను అంతా గౌరవించాలని, అణ్వాయుధాలు గల దేశాలు భాగస్వాములుగా [illegible] కూటాలలోకి వాటిని [illegible] కోరింది.

[illegible] పార్లమెంటు సెంట్రల్ హాలులో ఉభయ [illegible] ముందు ఉద్దేశించి ప్రసంగించిన అధ్యక్షుడు (శ్రీలియునిడ్ బ్రెజ్నేవ్ [illegible] అంతర్జాతీయ [illegible] ఈ గల్ఫ్ ప్రాంతం [illegible] ఆందోళనలతో

అమ్మకము

6502 చెరకు విత్తనము అమ్మబడును. వివరములకు : నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమ్యూనియల్ కార్పొరేషన్, ప్రకాశం రోడ్, విజయవాడ—2.

కావలెను

ఆనంద్ టెక్స్‌టైల్స్‌వారికి సేల్స్ ఏజెంట్లు కావలెను. Anand Textiles, Panjaya Brahmpuri, Meerut City.

జూబిలీ హాలులో విద్యాశాఖాధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ప్రసంగించారు. విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామరెడ్డి, సహాయమంత్రి శ్రీ శ్రీనివాసరావు కూడా ఈ ఛాయా చిత్రంలో వున్నారు.

దక్షిణ మధ్య రైల్వే

1980 డిసెంబరు 8 నాడు వీరాల మరియు స్టూవర్ట్‌పురం స్టేషన్‌ల మధ్య కి. మీ. 246/25-26 కాపలా లేని లెవెల్ క్రాసింగు వద్ద నెం. 51/80 డౌన్ మద్రాసు - న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ఎడ్ల బండిని గ్రుద్దుకున్న విషయంలో చట్టబద్ధమైన ఎంక్వయిరీ.

1980 డిసెంబరు 8 నాడు వీరాల మరియు స్టూవర్ట్‌పురం స్టేషన్ల మధ్య కాపలాలేని లెవెల్ క్రాసింగ్‌వద్ద, నెం. 51/80 డౌన్ మద్రాసు—న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ఎడ్లబండిని గ్రుద్దుకున్న విషయమై శ్రీ బి. పి. శాస్త్రి, కమీషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, సదరన్ సర్కిల్, బెంగుళూరు (మినిస్ట్రీ ఆఫ్ టూరిజం మరియు సివిల్ ఏవియేషన్, భారత ప్రభుత్వము) 1980 డిసెంబరు 13 శనివారంనాడు వీరాల రైల్వే స్టేషన్‌లో ఉ. 8 గం. నుండి చట్టబద్ధమైన ఎంక్వైరీ నిర్వహింతురు.

ఈ ప్రమాదం గురించిగాని, లేదా దీనికు సంబంధించిన ఏవైన విషయాలు తెలిసి వున్నవారు, తెలియచేయదలచినచో 1980 డిసెంబరు 13 నాడు వీరాల రైల్వేస్టేషన్‌లో తెలుపవచ్చును, లేదా కమీషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ (సదరన్ సర్కిల్) నెం. 7, జేస్మాట్ రోడ్, గాంధీనగర్, బెంగుళూరు—9 కు వ్రాయవచ్చును.

సికింద్రాబాదు, 9—12—1980. (సం) జనరల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే.

FUB 425/EC-81

A.P. DAIRY DEVELOPMENT CORPORATION LTD.
(A State Government Undertaking)

పాలపొడి కర్మాగారము - విజయవాడ

4/టెండరు/28/80. తేది: 28—11—1980

...వాడలోని పాలపొడి కర్మాగారమునుండి విజయవాడలోని మూడు పాలరూట్లలోకు 1—2—81 నుండి 31—1—82 వరకు పాలను రవాణాచేయుటకు ప్రభుత్వ యజమానులనుండి సీలువేసిన టెండర్లు విడివిడిగా కోరబడుచున్నవి.

...ండు పెద్ద బండ్లు మరియు ఒక చిన్న బండి (అనగా రెండు 18' మరియు ఒక 15' పొడవుగల) కావలయును.

టెండరు పెట్టాలు కోరదలచినవారు రూ. 20—95 చెల్లించి జనరల్ మేనేజరు, (ప్రొడక్ట్ ఫ్యాక్టరీ, విజయవాడ వారి కార్యాలయములో 29—12—80 వతేదీ పొందవచ్చును. సీలువేసిన టెండర్లు 30—12—80 వ తేదీ సాయంత్రం 3 గం.లకు తెరవబడి, అదేరోజు 4 గం.లకు టెండర్లసమక్షములో తెరువబడును. ప్రతిటెండరు తప్పనిసరిగా ఒక్కొక్కటి రూ. 25 రూపాయల డ్రాఫ్టు బిడ్డర్ పేరుపై ఇవ్వవలెను. ఎవరి టెండరు పైనైనా అంగీకరించుట గాని, తిరస్కరించుట గాని ఇచ్చుటకు మేనేజింగ్ డైరెక్టరు హక్కు కలదు.

టెండరు పారముల ఖరీదు ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి ఇవ్వబడదు. టెండరు పారములు బదిలీ కానందు. ఎట్టి కారణములు తెలుపకనే టెండర్లు నిరాకరించుటకు మరియు అన్ని టెండర్లు నిలుపుటకు జనరల్ మేనేజరు అధికారము కలిగియున్నారు.

DIPR No.1481/C3/Advt-11/80 (సం) జనరల్ మేనేజరు.

మెడికల్

హోమియోపతి డాక్టర్లుగా రిజిస్ట్రేషనుకై వ్రాయండి. Board of Homeopathic Practitioners, Punjab, Fazilka. (Punjab)

PUBLIC NOTICE

నా కుమార్తె అయిన పిల్లా వరప నరసింహమూర్తి అనే వరం ఉరఫ్ పి.వి.ఎస్. మూర్తి ఇటీవలదురవగతలకులోనున్నదనెడు స్నేహముతకు లోనై వాయింటినుండియిప్పటికీఒక సంవత్సరము(క్రితమువెళ్లిపోయివేరుగాఉంటూ కుటుంబస్థేహముసకువిరుద్ధంగా నివసిస్తూ ఉన్నాడు. అతనికిన్నీ, మాకుమధ్య ఏవిధమయిన సంబంధంలేదు. అతనికి ఎట్టిఆస్తియూలేదు.

ఎవరయినాసరే వరం అనే నరసింహ మూర్తితో ఎట్టి విధమైన అగ్రిమెంట్లు చేసేయెడల అప్పు యిచ్చే ఎడల మాకు ఎట్టి సంబంధములేదు. కనుకతెలియజేయుచున్నాను.

విజయవాడ—1, 24.11.1980. పిల్లా లక్ష్మీనరసమ్మ, అమ్మశెట్టివారి వీధి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటు

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, గ్రాండ్ సి. డి., కన్‌స్ట్రక్షన్ సర్కిల్, హైదరాబాద్.

టెండరు నోటీసు నం. SE/TS/10/1980-81. తేది: 28—11—1980

1. ఈ క్రింద పనులు చేయుటకునాను బటువంటి స్వభావం మరియు పరిమాణంగల పనులను చేయుటలో తగినంత అనుభవంగల సరియైన విధంగా రిజిస్ట్రరైన కాంట్రాక్టర్లనుండియు & పేరుగల కాంట్రాక్టుచేయు సంస్థలనుండియు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరణ	పని యొక్క ప్రధాన వివరణ అక్షరాలలో	1½ శాతం నిలుపు డబ్బు రూపాయలలో	టెండరు డాక్యుమెంట్ల ఖరీదులమొత్తం రూపాయలలో	కాంట్రాక్టు రకము	పని పూర్తి గడువు
1	2	3	4	5	6	7
I.	శ్రీ రామసాగర్ ప్రాజెక్టుయొక్క కాకతీయ కాలువ మీద వెనకవి స్ట్రక్చర్ల నిర్మాణము.				తరగతి I	
	1. కి.మీ. 180.000 వద్ద ఎస్కేప్ కెయ్యులేటర్.	7.42	11,200	67.26	మరియు II	6 నెలలు
	2. కి.మీ. 224.180వద్ద ఎస్కేప్‌కెయ్యులేటర్	11.98	18,000	—డిట్టో—	డిట్టో	డిట్టో—
	3. కి.మీ. 214.027వద్ద మూవబుల్‌వెయిర్	10.44	15,700	—డిట్టో—	డిట్టో	—డిట్టో—
II.	కాకతీయకాలువ కి. మీ. 180.155 వద్ద బి.జి. యు.టి. నకు రెయిల్‌కెనాల్ (క్రమ్ప్ మరియు పని.	23.98	30,000	—డిట్టో—	I నరగతి.	—డిట్టో—
III.	కాకతీయకాలువ కి. మీ. 207.575వద్ద బి.జి. యు.టి. నకు రెయిల్‌కెనాల్ (క్రమ్ప్ మరియు పని.	14.79	22,200	—డిట్టో—	తరగతి I మరియు II	—డిట్టో—
IV.	కి. మీ. 226.003 వద్ద దబులర్‌రోడ్ బ్రిడ్జి, రెండువైపుల అప్రోచ్ రోడ్లు నిర్మాణం చేయుట.	8.75	13,200	—డిట్టో—	డిట్టో	—డిట్టో—

2. పై పనులకు కాంట్రాక్టు స్వభావం:— లంప్‌సమ్.

3. (ఎ) టెండరు డాక్యుమెంట్లు వారికు పంపదలచినట్లయితే పోటీగా కాంట్రాక్టరుయొక్క రిజిస్ట్రేషనుయొక్క జిరాక్సు, టెండరు డాక్యుమెంట్లకయిన డబ్బు & ఆర్డర్లు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, హైదరాబాద్, ఇరిగేషన్ డివిజన్ వారి పేరుపై పొందిన డిమాండు డ్రాఫ్టును పంపుట యీ క్రింది సంతకందారుని చిరునామా తేది: 17—12—1980 నాడు పంపినచో అంగీకరించబడును. దీనికు బదులుగా టెండరు డాక్యుమెంట్లు ఇరువురు ఆపర్యక్షులను, 17—12—1980 తేదీ దాటి నేరుగా తెప్పించుకోవచ్చును. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు. టెండరు డాక్యుమెంట్లు ఇరువురి పక్షాన సంతకం చేయబడును కనిగి యుండవలెను.

3. (బి) టెండరు డాక్యుమెంట్లు తేది: 23—12—80 నుండి 26—12—80 వరకు మధ్యాహ్నం అమ్మబడును.

4. టెండర్లు యీ క్రింది సంతకందారునికి తేది 2—1—1981 నాడు మ. 3 గం.లకు అందకపోయిన, అదేరోజున మ. 3.30 గం.లకు టెండరుదారులు లేదా వారి ప్రతినిధులు సమక్షంలో తెరువబడును.

5. 15 శాతం అడ్వాన్సు, శ్రీ రామసాగర్ ప్రాజెక్టు వారికు స్థిరపరచిన స్థిరపరచిన బ్యాంకు డ్రాఫ్టు రూ. 50,000 (అక్షరాలా యాభైవేల రూపాయలు మాత్రం) డిపాజిట్‌గా టెండరుదారులు పైన చెప్పిన పద్ధతిగా 1½ శాతము బదులు 1 శాతం చొప్పున కాంట్రాక్టు పనులకు డిపాజిట్ అయినట్లు అయినదిగా.

6. ఏ కారణం తెలియజేయకుండ ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను పూర్తిగా లేదా పాక్షికంగా తిరస్కరించుటకు యీ క్రింది సంతకం దారు అధికారం కల్గియున్నారు.

తేది: 28—11—1980. (సం) బి. కోటి రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్, జి అండ్ సి. డి., కన్‌స్ట్రక్షన్ సర్కిల్, హైదరాబాద్.

స్థలం: హైదరాబాద్, జిల్లా: కరీంనగర్.

DIPR No. 1771/C2/Advt-II/80

నల్గొండ జిల్లాలో దుర్భిక్ష పనులకు మరో రు 75 లక్షలు: మంత్రి వెల్లడి

నల్గొండ, డిసెంబరు 10

నల్గొండ జిల్లాలో దుర్భిక్ష సహాయపనులకు అందజేసిన రు. 75 లక్షలతో పాటు అదనంగా మరో 75 లక్షలు అందజేయబడుతుందని పంచాయతీ రాజ్యమంత్రి శ్రీ ఎం. భాగారెడ్డి చెప్పారు. దుర్భిక్ష సహాయకార్యక్రమాలు, పనికి ఆహార కార్యక్రమాలను సమీక్షిస్తూ ఆయన పై విధంగా తెలిపారు.

యుద్ధ ప్రాతిపదికపై నుంచినీటి పథకాలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. నుంచినీటి పనులు త్వరితంగాపూర్తి చేసేందుకు ఇతర రాష్ట్రాలనుండి రిగ్గులను తెప్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

కేంద్ర పథకం పథకాల క్రింద 10 భారీ రక్షిత నీటి సరఫరా పథకాలు, 16 మినిరక్షిత నీటిసరఫరా పథకాల త్రవ్వకం పని ఈనెలా ఖరులో ప్రారంభించబడుతుందని మంత్రి చెప్పడించారు.

ఉపనులకు అవసరమైన సిమెంట్ కోటా యించడం జరుగుతుందని కలెక్టరు శ్రీ ఎ. రాజ రెడ్డి హామీ ఇచ్చారు. డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు జిల్లా పరిషత్ జడ్జీటుకు సంబంధించిన వివరాలు అందజేశారు శ్రీ టి. దామోదర రెడ్డి (ఎం. పి.) శ్రీ బి. ఎస్. రెడ్డి (ఎం. పి.) పదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హుజూర్‌నగర్, మిర్యాలగూడ ఎగువ ప్రాంతాలను దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటించాలని శాసనసభ్యుడు శ్రీ వానుజీవరావు సూచించారు. సూర్యాపేట, మిర్యాలగూడలోని కొన్ని ప్రాంతాలన్ని దుర్భిక్షపరిస్థితి నెలకొని వున్నదని శ్రీ పి. గోవర్ధనరెడ్డి (ఎం. ఎల్. ఎ.) చెప్పారు. తుంగతుర్తి, సూర్యాపేటలో సహాయ కార్యక్రమాలు చేపట్టాలని శాసనసభ్యులు శ్రీ పరంధాములు, శ్రీమతి మల్లు స్వరాజ్యం కోరారు.

నేద్యం చేసుకునే నిమిత్తం 41 ఎకరాల భూమిని బలహీనవర్గాలకు చెందిన 65 మందికి మంత్రి పంపిణీ చేశారు. అంగడిపల్లి గ్రామంలో రు. 80వేలతో నిర్మించిన మినీ రక్షిత నీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారు. నేరళ్ళపల్లిలో విద్యుద్దీకరణకు ఆయన ప్రారంభోత్సవంచేశారు. దామెరభీమాన్‌పల్లిలో రు. 4.5 లక్షల ఖర్చుతో నిర్మించనున్న భారీ రక్షిత నీటి సరఫరా పథకానికి మంత్రి పునాదిరాయి వేశారు. రైతులు సేద్యపుబావులను లోతు చేసేందుకు తక్కావీరుణాలు ఇవ్వబడుతాయన్నారు.

బస్సు చార్జీలను పెంపుకు వినతి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వంచేపట్టిన కరువు నివారణ కార్యక్రమాలను లక్ష్యమే కార్యరూపంలో జరు న వర్గాలవారి సంఘాల ద్వారా పేద ప్రజలకు ఉపయోగపడేటట్లుగా చూడాలని దేవరకొండ తాలూకా కాంగ్రెస్ [ఐ] వారుకులు శ్రీ నెన్నురంటి సి.మల్లు, శ్రీ కామిశెట్టి వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ తాలూకాలోని గ్రామాలలో తీవ్రమైన గడ్డి కొరత ఏర్పడింది. త్రాగడానికి నీరు దొరకనందున ప్రజలు అల్లాడిపోతున్నారని, వెంటనే ప్రత్యేక సిబ్బందిని నియమించి పశుగ్రాసం, ఆహార ధాన్యాలను అందజేయవలసిందిగా జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం ప్రకటించిన 75 లక్షల రూపాయలు సరిపోవని, నల్గొండ జిల్లాకు కరువు పనులకు 2 కోట్ల రూపాయలు కేటాయించాలనిఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దేవరకొండలో కిరనాయిలు కొరత

నల్గొండజిల్లా దేవరకొండ పట్టణంలో కిరనాయిలుకు తీవ్ర కొరత ఏర్పడింది. లీటరుకు మూడున్నర రూపాయలు చొప్పున విక్రయింపబడుచున్నట్లు, భారీయే జగదీశ్వర్ పార్టీ నల్గొండ జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ పోతెట్టి భిక్షపతి తెలిపారు.

పట్టణంలో విద్యుత్ అమ్మకం నిమిత్తం 15,000 లీటర్ల కిరనాయిలు సరఫరా చేయబడినప్పటికీ, ఈ పృత్రిమమైన కొరత ఏర్పడినట్లు, ఆయన దేవరకొండ తహసీలుదారుకు సమర్పించిన మెమొరాండంలో తెలియచేశారు.

ప్రజలకు ఏ క్రమ పద్ధతిలో సరఫరా చేయాలో తహసీలు ఆఫీసునుండి నిర్ణయం చేయక స్టూలంగా రిటేలు లైసెన్సుదారులకు రేషనింగ్ డీలర్లకు సరఫరా చేయడంవల్ల ఈ పరిస్థితి ఉత్పన్నమవుతున్నదని ఆయన అన్నారు. రేషన్ కార్డు హోల్డరు ఒక్కొక్కరికి నెలకు 10 లీటర్లు నిర్ణయించి డీలర్లవద్ద గల రేషన్‌కార్డుల సంఖ్యనుబట్టి కోటాసమంజూరు చేసినట్లయితే ఈ అస్తవ్యస్త పరిస్థితి తొలగిపోగలదని ఆయన పేర్కొన్నారు.

సంయుక్త కార్యాచరణ సమితి ధరణా

జిల్లా సంయుక్తకార్యాచరణ సమితి నల్గొండలో జిల్లా పరిషత్ మేనేజర్ శ్రీ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగినది. ఇదే రోజు నల్గొస్థాయి ఎన్నికలు జరుపబడినవి. శ్రీ జనార్దన్ రావు చైర్మన్‌గాను శ్రీయుం.ఏ. రం ఏ.డి.వో. సెక్రటరీగా ఎన్నికయినారు.

ఈ సందర్భంలో శ్రీ జనార్దనరావు చైర్మన్ కార్యాచరణ సమితి గత్యంతరములేక్కా మొదలగు కార్యక్రమములు చేపట్టనని వచ్చిందని ఉద్యోగులందరు సమైక్యతతో వ్యవహరించవలెనని కోరిరి.

పంచాయతీరాజ్ డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ మధుసూదనరావు గాట్లాడుతూ, వారమునకు ఐదురోజులు పనిచేయుచున్నప్పటికిని మెత్తముమీద పని రోజులు లోగడకంటే ఎక్కువగా వున్నదని, అందువల్ల తిరిగి శనివారము పనిచేయదలచుట మార్చనవసరములేదని, ప్రభుత్వము వారిని కోరినారు. తొలుత శ్రీ యం. ఏ. కరీం గత్యంతరము అధ్యక్షులకు అప్పగించారు.

శ్రీ బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

కడపలో రాయలసీమ కళాకారుల సదస్సు

కడప, డిసెంబరు 10:

కడపలో జనవరి 10, 11, 12 తేదీలలో జరిగే రాయలసీమ వ్యక్తి, సంగీత నాటక కళాకారుల సదస్సును రాయలసీమలోని సంగీత కోవిదులు, నటులు, హరిదాసులు, వీధి భాగవతులు, వాయిద్యబృందాలు పాల్గొనవలసి సదస్సు కన్వీనరు డా. ఎస్. కృష్ణమూర్తి కోరారు.

కేంద్ర బ్యాంకు మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఇ. శేషారెడ్డి బ్యాంకు శాఖలను జిల్లాలోని ప్రతి తాలూకాలోను నెలకొల్పి బాలు వ్యాపారము 25కోట్ల రూపాయలనుండి 5 కోటి రూపాయలు వరకు పెంచి రాయలసీమలోని అన్ని బ్యాంకులలో కడప బ్యాంకు ఉత్తమమయినదిగా రెండు పర్యాయములు ఎన్నిక అయినందుకు మరియు ప్రభుత్వమునుండి నీల్డులు పొందుటకు ఆయన కాయనే సాటి యన్నారు. నెల్లూరు గ్రామ సంచాయితీ సర్టిఫికేట్ నెల్లూరు సహకార పరపతి సంఘము కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. డి. ఇస్మాయిల్ కూడా సహకార రంగములో చెప్పుకోదగ్గ వ్యక్తి అన్నారు. నాటక రంగములో పేరు గాంచిన నెల్లూరు వాస్తవ్యులు శ్రీ రాచపూటి మంచి నటుడనియు, వీరు ముగ్గురిని శాలువాలతో సత్కరించుటం మెచ్చదగిన విషయమన్నారు.

మాజీ శాసన సభ్యులు శ్రీ కె. సుబ్బారావు, శ్రీ జె. వి. సుబ్బారెడ్డి, శ్రీ బి. సుబ్బారెడ్డి, శ్రీ వి. మల్లికార్జునరెడ్డి సహకార రంగములో శ్రీ యస్. వి. శేషారెడ్డి శ్రీ యస్. యం. డి. ఇస్మాయిల్ సేవలను కొనియాడారు.

శ్రీ యస్. వి. శేషారెడ్డి, శ్రీ యస్. ఎం. డి. ఇస్మాయిల్, శ్రీ రాచపూటిలకు దుశ్శాలువలు కప్పి వందన సమర్పించి సత్కరించిరి. సత్కారములు ఉదారతిని సహకారపు మిత్రులు. వక్తృత్వ, వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ కె. సుబ్బారావు బహుమతులు అందజేసిరి. శ్రీ పి. జయరామిరెడ్డి వందన సమర్పణ గావించిరి.

లయన్స్‌క్లబ్ వితరణ

రాజంపేట, డిసెంబరు 10

రాజంపేటలో పెరిసేసు ఆసుపత్రి: శ్రీ రెడ్డన్న బ్యాటరీ తీవ్ర బలహీనతను గురించి వెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న సందర్భమున అతని ఆర్థిక బాధ్యతలు గమనించిన రాజంపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కె. మోహన్ రెడ్డి, సభ్యులు ఇన్ సహకారము చేయుటకు నిశ్చయించి రు. 280లు పెట్రోలు మరి ఆర్డరు పంపారు. కాకుండ రు. 170లు త్వరలో పంపనున్నారు.

భారతీయ ఆహార సంస్థ

రీజియన్ ఆఫీసు : ఎ. పి. హౌసింగ్ బోర్డు బిల్డింగ్, ముఖరంజాహి రోడ్, హైదరాబాద్—500 001.

హెచ్. అండ్ టి. కాంట్రాక్టర్ల నియామకం

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ దిగువ పేర్కొనబడిన స్థలములలో రెండు సంవత్సరములు ఆహారధాన్యములు మొదలగునవి హాండ్లింగ్ / రవాణా కంట్రాక్టర్లుగా నియమించబడుటకు వేత్తేరుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. సం.	స్థలము	టెండర్లు జారీచేయుతేదీ	ధరావతు	సెక్యూరిటీ డిపాజిట్	టెండర్లు స్వీకరించుతేదీ
1	2	3	4	5	6
1.	ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా / సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌గిద్దంగులు, సూర్యాపేట (నల్గొండ జిల్లా) నుండి రోడ్డు ద్వారా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు. టెండరు : S & CIS (42) 80 కాంట్రాక్టు—I.	24.12.80 వరకు	రూ. 10000	రూ. 50000	26.12.80 వరకు
2.	ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సోదరన్ రైస్‌మిల్, నెల్లూరునుండి టెండరు : S & C 13 (29) 80 కాంట్రాక్టు—II c-2.	20.12.80 వరకు	4200	21000	30.12.80 వరకు

టెండరుపారములు (ఇరవైఒకటిమార్చుకొనవలెను) ఒక్కొక్క దానికి రు. 15.71 (తిరిగి యివ్వబడదు) వంతున కొనుగోలు/మని ఆర్డరుద్వారా అన్నివిధాలలోనూ పైన (3)వ కాలం సూచించిన విధముగా ఉ. 11గం., సా. 4గం.లున్న వెళ్లింది సీనియర్ రీజినల్ మేనేజరు, ఫుడ్‌కార్పొరేషన్‌వారినుండి పై అడ్రసునందు లేదా జటం నెం. 1 కు జిల్లా మేనేజరు, ఫుడ్‌కార్పొరేషన్, నల్గొండవారి నుండిన్నీ మరియు జటం నెం. 2కు జిల్లా మేనేజరు, ఫుడ్‌కార్పొరేషన్, నెల్లూరువారినుండిన్నీ పొందవచ్చును.

భర్తీచేసిన టెండర్లు పైన (4)వ కాలంలో సూచించినవిధముగా ధరావతు సొమ్మును ఏదేని షెడ్యూలుబ్యాంకుపై 'Food Corporation of India, Hyderabad' వారి పేర్ల తీసుకున్న డిమాండ్ డ్రాఫ్టునుజతపర్చి సీనియర్ రీజినల్ మేనేజరు, ఫుడ్‌కార్పొరేషన్‌వారికి పైన (6) వ కాలంలో సూచించిన తేదీన సా. 3గంటలలోపుగా అందునట్లు పంపవలెను. వరకు టెండర్లు అదేరోజున సా. 3.30గంటలకు తెరువబడును. ధరావతు చెల్లించనిపక్షమున మరలులో కూడిన టెండర్లు నిరాకరించబడును. ధరావతు నగదు/చెక్కు రూపంలో అంగీకరించబడదు. విజయం లభించిన టెండరు పైన (5)వ కాలంలో సూచించిన విధంగా సెక్యూరిటీ డిపాజిట్‌ను టెండరు అంగీకరించిన ఒక వారంరోజులలోపుగా చెల్లించవలెను. కాని సెక్యూరిటీ డిపాజిట్‌లో 50శాతంను ఒకే మొత్తంగా నిర్ణీత సమయంలోగా చెల్లించుటకును మిగతా 50 శాతంను ఈ కాంట్రాక్టుకు సంబంధించి ప్రతి ఆమోదించబడిన బిల్లునుండి 5 శాతం వంతున మినహాయించుటకు వీలు కల్పించబడినది.

Department of Atomic Energy
NUCLEAR FUEL COMPLEX
(Hyderabad-500 762)

Advt. No. NFC/14/80

Applications are invited for the following posts :

CATEGORY NO. I : Nurse—Male (Dispensary)
Qualifications & Experience : Nursing 'A' certificate and 3 years hospital experience. *OR* Nursing Assistant Class III and above from Armed forces. Retired personnel preferred.
CATEGORY NO. II : Tradesman 'B'
Qualifications & Experience : Apprentice Trade Certificate III [illegible] years experience in [illegible] and other precision instruments.
Note : Qualifications can be relaxed for candidates having longer experience.
CATEGORY NO. III : Tradesman 'A'
Qualifications & Experience : SSC passed with two years experience in chemical analysis.
CATEGORY NO. IV : Tradesman 'A'
Qualifications & Experience : ITI Fitter with two years experience in Press/Centreless grinding operations. *OR* SSC passed with three years experience in Press/Centreless grinding operations.
GENERAL :
Age : Not less than 18 years and not more than 30 years for the above posts. Maximum age limit is relaxable in case of SC/ST/PH/Ex-servicemen and repatriates as per rules. Age will be reckoned as on 1st May, 1981.

Grade	Scale of Pay	Total emoluments at the minimum of the scale
NURSE—MALE	Rs. 455-15-560-EB-20-700	Rs. 840/- approximately
TRADESMAN 'A'	Rs. 260-6-326-EB-8-350	Rs. 527/- approximately

Higher initial pay may be offered to deserving candidates commensurate with merit.
The terms and conditions of service including leave entitlement of the candidates selected for employment will be as per the various industrial enactments and standing orders.
Persons employed under the Central or State Government should submit their applications through proper channel. They may, however, send an advance copy directly so as to reach before the last date prescribed.
The posts in the grade of Nurse—Male (Category No. I) are reserved for SC/ST/Ex-servicemen. Candidates not belonging to SC/ST/Ex-servicemen may also apply and they may be considered if suitable SC/ST/Ex-servicemen are not available. Reservation exists for SC/ST/PH/Ex-servicemen candidates in case of posts under Category Nos. II, III & IV. If sufficient number of SC/ST applicants with the prescribed experience are not available, the experience in their case will be relaxed.
Candidates called for interview will not be paid travelling allowance. SC/ST candidates called for interview will however be paid to and fro railway fare as admissible under rules.
Applications on thick foolscap size paper (34 cm × 22 cm) typewritten in English or Hindi giving following particulars in tabular form should be submitted so as to reach the **Senior Administrative Officer, Nuclear Fuel Complex, Department of Atomic Energy, Hyderabad-500 762, not later than December 20, 1980.** The envelope should be superscribed as "Application for the post of.....against Advertisement No. NFC/14/80—Category No.....

APPLICATION FORM

Postal Order No., date and value
1. Name (in block letters). 2. Post applied for. 3. Category No. 4. Advertisement No. 5. Nationality. 6. Marital Status (Married or Single). 7. Father's name. 8. Date of birth (in Christian era). 9. Address (in block letters) : (a) for correspondence, (b) permanent address. 10. If a member of Scheduled Caste/Tribe : (a) Name of the caste (SC only) (b) Name of the tribe (ST only). 11. Academic and Technical qualifications (percentage of aggregate marks, year of passing and name of the University or Board to be indicated). In case of technical qualifications, the addition of the course should also be indicated. 12. Experience : (a) Present employment if any (period of service, name and address of employer and nature of duties to be indicated) (b) Previous experience if any (period of service, name and address of employer and nature of duties and reasons for leaving to be shown). 13. Details of relatives already employed in NFC or constituent units of Department of Atomic Energy, if any (name of the relative, relationship, unit in which employed, post, should be indicated). 14. If applicant is in receipt of any pension, gratuity or employer's share of Contributory Provident Fund from the Central, State Government or any Public Sector Undertakings, particulars thereof. 15. Any other information the candidate may wish to add in support of the application. 16. List of documents attached.
Date..... Signature.....
The application should be accompanied by : (a) Crossed Indian Postal Order for Rs. 2/- (non-refundable). In respect of candidates belonging to Scheduled Caste/Scheduled Tribes, the fee will be 0.50 Ps. The postal orders should be drawn in favour of "Accounts Officer, Nuclear Fuel Complex, Hyderabad, payable at Secunderabad Post Office." The postal orders should be stamped at the place provided by the issuing post office and signed by the postal authorities. The name and address of the candidate should be filled in on the reverse of the postal orders. (b) Attested copies of certificates in support of educational qualifications, experience, date of birth and caste certificates (in the case of SC/ST candidates. (c) A passport size photograph should be affixed to the right hand top corner of the application, and (d) An unstamped self addressed envelope.
Applications which are received after the last date and not fully in conformity with the instructions given in the advertisement will not be considered. Mere fulfilling of requirements as laid down in the advertisement does not qualify a candidate for an interview. No correspondence will be entertained with candidates not selected for test/interview/appointment.
Canvassing in any form will be a disqualification.

Davp 645 (350)/80

కడప జిల్లా

రాజశేఖరరెడ్డికి కాబినెటు హోదా ఇవ్వకపోతే ఉద్యమం

కడప, డిసెంబరు 10:

కడప జిల్లా నుండి శ్రీ రాజశేఖరరెడ్డికి మంత్రిపదవిని ప్రసాదించినందుకు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యను అభినందిస్తూ, ఆయనకు కాబినెట్ హోదా ఇవ్వనందుకు కడప జిల్లా ప్రజలలో తీవ్ర అసంతృప్తి కలిగిందనియు, ఇందులో ఏవో రాజకీయకుట్రలు దాగి వుండవని, ఆయనకు కాబినెట్‌హోదా ఇవ్వకపోతే జనవరి 10వ తేదీనుండి ఉద్యమం చేపడతామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. సంజీవ్ హుజూరాబాద్ సంఘం అధ్యక్షులు శ్రీ సుబ్బారాయుడు డిప్టీ యస్. పి. నాగాలీలా సంతోషము తెలిపి యేషన్ అధ్యక్షులు శ్రీ రాజశేఖర్ అశోక్ ముఖ్యమంత్రికి టెలిగ్రాం ద్వారా తెలియజేశారు.

తాళ్ళపాడలో లలితకళల దినోత్సవం

లలిత కళల దినోత్సవం పురస్కరించుకొని, తాళ్ళపాక గ్రామములో సాంస్కృతిక శాఖ (గ్రామములు విభాగం). పరిషత్ అధ్యక్షులు పసిల రాజంపేట సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కె. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు విద్య నుండుటయేగాక, మిగతా లలిత కళలలో కూడ దక్షత సంపాదించుట టెండరు పంచుకొనవలెనని తెలిపారు.

సమావేశానికి శ్రీయుత కె. (మోహనమ్మ [ఎం.ఎల్.సి.] మాట్లాడుతూ, అభివృద్ధి గమనాన్ని తెలుపుతూ—ప్రతిరోజు చేస్తున్నదేమ తెలుపుతూ పేర్కొన్న పథకములు ప్రస్తావించి పథకాలు కొన్ని లక్షల రూపాయలు విడుదలయినవనియు అభివృద్ధిలో పాల్గొన్నవారని, అవి పూర్తి అయిన తరువాత అవసరమయిన మిగతా పనులు చేపట్టుటకు టి.టి.డి సభ్యులుగా తాను కృషిచేయుదునని హామీ యిచ్చారు.

రాయలు రాష్ట్రపాక గ్రామ నివాసి రాజాం పేట వ్యవసాయ మార్కెటుకమిటి అధ్యక్షులు శ్రీ కె. రామరాజు రమ స్వాగతం చెప్పగా, తిరుమల—తిరుపతి దేవస్థానమువారు తాళ్ళపాక రోడ్డు ముఖ ద్వారమునందు సంగీత కళాశాల స్థాపించేందుకు వాగ్దానము చేసినట్లు గుర్తు చేశారు. దానిని త్వరలో స్థాపించేందుకు వాగ్దానము చేసినట్లు గుర్తు చేశారు. దానిని త్వరలో స్థాపించేందుకు శ్రీయుత కె. ప్రభావతమ్మ టి.టి.డి. బోర్డు సభ్యురాలుగా తమ పలుకుబడిని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.

రాతిశిల్పాలు శ్రీ వి. జి. రంగారావుగారు, టి.టి.డి. శ్రీ యస్. సత్యనారాయణ, శ్రీ పి. నారాయణరావు, మాజీ సర్పంచ్, శ్రీ యస్. గంగిరెడ్డి, శ్రీ యూనాదిరాజు ప్రసంగించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. శంకరయ్య వందన సమ

ఉపసంఘం: రామమూర్తి విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 10:

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమస్యలను పరిశీలించడానికి ప్రభుత్వం ఏర్పరచిన ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు పత్రికలలో వెలువడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఉద్యోగుల అసోసియేషన్లు, యూనియన్ల సమిష్టి సంఘపు అధ్యక్షుడు శ్రీ టి. రామమూర్తి ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు భిన్నంగా ఉన్నదన్నారు. ఉద్యోగులకు ముఖ్యమంత్రి అందరినీ చెప్పుకున్న ఉద్యోగులలో చర్చలు జరుపనందుకుగా ప్రధానకార్యదర్శిని కోరినట్లు చెప్పారని ఆయన అన్నారు.

ఈ ఉపసంఘంలో ఆర్థికమంత్రి, రెవిన్యూ మంత్రి, రోడ్లు, భవనాల మంత్రి, హోం మంత్రి, భారీ పరిశ్రమల మంత్రి, ఎక్సైజు మంత్రి సభ్యులుగా ఉంటారని, వారం రోజులలో తమ సిఫార్సులు తెలియజేయగలని ఉపసంఘాన్ని కోరినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఉపసంఘం త్వరగా సమస్యపూర్వకమైన పరిష్కారాన్ని కుదర్చగలదా అన్న సందేహాన్ని శ్రీ రామమూర్తి వ్యక్తం చేశారు. పరిష్కారం కుదరడం మరింత ఆలస్యం కావచ్చునని ఉద్యమదుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉపసంఘాన్ని ఏర్పాటు చేసే బదులు ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి నేరుగా తమ సమిష్టి సంఘపు ప్రతినిధులతో చర్చించి సత్వరం పరిష్కారాన్ని సాధించే మార్గం చేపట్టాలన్నారు.

ప్రభుత్వం తమకు ఇచ్చిన పద్దతిని తాము అమలుపరిచగలమని, అయితే పరిష్కారాన్ని సాధించడంలో జాప్యం జరిగితే అందుకు సమిష్టి సంఘపు బాధ్యత ఎంత మాత్రం ఉండదని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అనేక చట్ట పరిధులు 144వ సెక్షన్ అమలులో ఉన్నదనే సాకుతో తిలక్ మధ్యాదీక్షా, శిబిరాలను బలవంతంగా తొలగిస్తున్నట్లు సమాచారం అందిందని, మరలు అనుమతి ఇచ్చాక శాంతియుతంగా సాగుతున్న తిలక్ నిరాహార దీక్షా శిబిరాలను పోలీసులు తొలగించడం న్యాయం కాదని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. పోలీసుల ఆర్డరు వెనక్కి తీసుకోవాలని, శాంతిని కాపాడుతున్న ఉద్యోగులపై తెచ్చిగట్టవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నదని తెల్పారు.

తిలక్ నిరాహార దీక్ష

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు [illegible] సంయుక్త సభ్యులు రెండవరోజు [illegible] తిలక్ నిరాహారదీక్షను [illegible] ప్రారంభించిన [illegible] ఉద్యోగులు ఒక భాగ [illegible] నాయకులు తెలిపారు.

భారత్-రష్యా అధినాయక చర్చలు పరిసమాప్తం

న్యూఢిల్లీ, డిసెంబరు 10:

భారత్— రష్యా అధినాయక చర్చలు బుధవారం ఇక్కడ ముగిశాయి. చర్చలు ముగియడానికి ముందు శ్రీ బ్రెజ్నెవ్, శ్రీమతి ఇందిరాగాంధి ఎవరి సహాయం లేకుండా 80 నిమిషాలు చర్చలు జరిపారు.

చర్చల అనంతరం సమిష్టి ప్రకటన పైన, ఆర్థిక సాంకేతిక సహకార ఒప్పందం పైన ఉభయులూ సంతకాలు చేశారు. వారలో నూడు పత్రాలపై మంత్రులు, అధికారులు సంతకాలు చేశారు.

శ్రీ బ్రెజ్నెవ్ భారత్ పర్యటనకు సోమవారం వచ్చినప్పటి నుంచి శ్రీ బ్రెజ్నెవ్, శ్రీమతి గాంధి కలిసి మూడుసార్లు చర్చలు జరిపారు. సంతకానికి ముందు జరిగిన చర్చలలో ఉభయదేశాల ప్రతినిధి వర్గాలు పాల్గొన్నాయి. నేటి సమావేశంలో కేవలం రుజా నీలు మాత్రమే పాల్గొన్నారు.

శ్రీమతి గాంధిలో శ్రీ బ్రెజ్నెవ్ నేడు జరిపిన చర్చలు ప్రధానంగా ద్వైపాక్షిక సంబంధాల పైన కొనసాగాయని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియచేశారు. సమిష్టి ప్రకటనాంశాలు, చర్చల అనంతరం సంతకాలు చేసిన పత్రాలకు ఆ చర్చలు పరిమితమైనాయన్నారు.

ఏడేండ్ల అనంతరం శ్రీ బ్రెజ్నెవ్ భారత్ సందర్శించడం రష్యా, భారత్ మధ్య దిన దినాభివృద్ధి చెందుతున్న స్నేహ సంబంధాలలో మరో ప్రధాన ఘట్టమని ఆయన అన్నారు.

రష్యా విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో, భారత విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విడిగా 90 నిమిషాల పాటు సమావేశమై చర్చలు జరిపారు. రష్యా ఉపప్రధాని శ్రీ అర్కిపోవ్ కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు. ద్వైపాక్షిక అంతర్జాతీయ సమస్యలపై మంగళవారం జరిగిన చర్చలను వారు నేడు కొనసాగించారు.

అఫ్గనిస్తాన్ సర్వం సమాధికారాన్ని, స్వతంత్రత్వాన్ని, విజయం పోరాడాను పరిరక్షించే శాంతియుత రాజకీయ పరిష్కారం సాధించేందుకు గల సానుకూలతలపై వారు చర్చించారని భారత ప్రతినిధి తెలియచేశారు. అఫ్గన్ సమస్య శ్రీమతి గాంధి, శ్రీ బ్రెజ్నెవ్ జరిపిన చర్చలలోను, విదేశాంగమంత్రుల చర్చలలోను కూడా ప్రస్తావనకు వచ్చిందని తెలుస్తుంది.

అఫ్గన్ సమస్యపై భారత్ 'అభ్యర్థన'కు రష్యా నుంచి సమాధానం ఏమీ రాలేదని ఒక విలేకరి ప్రశ్నించగా, అసలు "అభ్యర్థన" అనేందుకు అక్కడ అవకాశం లేదన్నారు. ఒక మిత్ర దేశంతో భారత్ చర్చలు జరపడం అనేది నిరంతరం సాగే విషయమని ఆయన గుర్తు చేశారు.

అఫ్గన్ సమస్యకు రాజకీయ పరిష్కారమే మంచిదని శ్రీ బ్రెజ్నెవ్ నిర్ద్వంద్వంగా చెప్పారని, భారత్‌కు అది ఉత్సాహాన్ని కలిగించిందని ఆయన మరో ప్రశ్నకు బదులు చెప్పారు.

విదేశాంగశాఖ మంత్రుల సమావేశం చర్చించిన అంశాలలో ఇరాన్ — ఇరాక్ యుద్ధం ఒకటని ఆయన చెప్పారు.

చర్చల అనంతరం ద్వైపాక్షిక సాంకేతిక సాంస్కృతిక సహకారాన్ని విస్తృతపరిచి శైవిధ్యం సాధించడంలో అంగీకారం కుదిరిందన్న సంతృప్తి వెల్లడైందని ఆయన అన్నారు.

ఆంధ్రలో మరో 19 బొగ్గు గనులు

సింగరేణి, డిసెంబరు 10:

సింగరేణి కాలరీస్ కంపెనీ ఇప్పుడున్న 50 బొగ్గు గనులకు అదనంగా రెల్లపల్లి, రామగుండం, కొత్తగూడెం ప్రాంతాలలో మరో 19 బొగ్గు గనులను గుర్తించినట్లు కంపెనీ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి తెలియజేశారు.

కాలరీస్‌ను సందర్శించిన విలేకరులతో మాట్లాడుతూ ఆయన వరంగల్ జిల్లా ములుగు తాలూకాలో బొగ్గు నిక్షేపాలు లభించే అవకాశం కనబడుతున్నదన్నారు.

కంపెనీచే గుర్తించబడిన 19 కొత్త బొగ్గు గనులలో తొమ్మిదింటికి భారత ప్రభుత్వం సాంకేతికపరమైన అనుమతి నిచ్చిందని ఆయన చెప్పారు.

ప్రస్తుత గనులు, కొత్త గనులపై వేసుకున్న లక్ష్యం 105.20 లక్షల టన్నులు.

1979—80లో ఆగస్టువరకు కంపెనీకి రు. 639.08 లక్షల నష్టం వచ్చింది. ఇందుకు ముఖ్యకారణం 1975 ఆగస్టులో కేంద్రం గిట్టుబాటు కాని అమ్మకం ధరను నిర్ణయించడమే.

సమ్మెలు, పని నిలుపుదల కారణంగా 1979—80 లో నష్టమైన ఉత్పత్తి 8.89 లక్షల టన్నులు ఉన్నది.

కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ డి. వి. పరంజపే మాట్లాడుతూ కంపెనీ పోపెన్‌కాస్ట్ గనులలో ఉత్పత్తిని సకాలంలో పరికరాలు లభ్యమైనందుకు సురికొంత పెంచగలిగిందనీ తన్నారు. ఇప్పుడు కంపెనీ ప్రైవేటు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి కొన్ని పరికరాలను అద్దెకు తీసుకుంటున్నదని చెప్పారు.

కంపెనీ తన భవిష్యత్ విద్యుత్‌అవసరాల కోసం నరసాపూర్‌లో 30 మెగావాట్ల విద్యుత్కేంద్రాన్ని, మణుగూరులో 15 మెగావాట్ల విద్యుత్కేంద్రాన్ని నెలకొల్పాలను కుంటున్నట్లు తెల్పారు.

కొత్తగూడెంలో కంపెనీ రు. 200లక్షల ఖర్చుతో కేంద్ర వర్క్‌షాప్‌ను నెలకొల్పిందని ఆయన తెలియజేశారు.

సిబ్బంది సంక్షేమానికి తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. ఇందుకు కంపెనీ 1978—79 లో రు. 474.06 లక్షలు ఖర్చు పెట్టినట్లు ఆయన చెప్పారు.

4 ఒప్పందాలపై భారత్ రష్యా సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు10:

భారత్, రష్యాలు నేడు సమిష్టి ప్రకటన పైన మరో నాలుగు పత్రాల పైన సంతకాలు చేశాయి. అనేక రంగాలలో ఉభయ దేశాల మధ్య అధిక సహకారానికి ఈ ఒప్పందాలు వీలు కలిగిస్తున్నాయి.

రాష్ట్రపతి భవన్ అశోక హాల్లో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమిష్టి ప్రకటన పైన, ఆర్థిక, సాంకేతిక సహకారానికి సంబంధించిన ఒప్పందం పైన సంతకాలు చేశారు.

శ్రీమతి గాంధి, శ్రీ బ్రెజ్నెవ్‌లు ఈ రోజు ఉదయం తమ ప్రతినిధివర్గాలతో సమావేశమై సమారు ఒక గంట సేపు చర్చలు జరుపుకున్నారు. చర్చలు పూర్తయ్యాక ఈ ఐదు పత్రాలపై సంతకాలు జరిగాయి.

సమిష్టి ప్రకటన మూడు పుటలు ఉన్నది. ఉభయ నాయకులు జరుపుకున్న చర్చలకు సంబంధించిన ఈ ప్రకటనను పార్లమెంటు ముందు పెట్టవలసి ఉన్నందున పత్రికలకు విడుదల చేయలేదు. బహుశా రేపు దీనిని పార్లమెంటు నుండుంచుతారు.

1981—86 సంవత్సరాలకు 5 సంవత్సరాల వ్యాపార ఒప్పందంపై వాణిజ్య మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ, రష్యా ఉప ప్రధాని శ్రీ ఐ. వి. అర్కిపోవ్ సంతకాలు చేశారు.

సినిమాటోగ్రఫీ రంగంలో సహకారానికి సంబంధించిన వ్యవహార పత్రంపై సమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీ వసంతసాఠే, రష్యా సినిమాటోగ్రఫీ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. టి. యెర్మాష్ సంతకాలు చేశారు.

ఇరవై పత్రం వచ్చే రెండేళ్ళలో సాంస్కృతిక, శాస్త్ర, విద్యారంగాలలో ఉభయదేశాల బృందాలను మార్పిడి చేసుకోవడానికి ఉద్దేశించబడిన కార్యక్రమానికి సంబంధించినది. దీనిపై విద్యామంత్రిత్వ శాఖలోని అదనపు కార్యదర్శి శ్రీ మీర్ నస్రుల్లా, రష్యా ఉప విదేశాంగమంత్రి సంతకాలు చేశారు.

శ్రీ బ్రెజ్నెవ్, శ్రీమతి గాంధి తమ దేశాల విదేశాంగ మంత్రులతో కలిసి మధ్యాహ్నం 12.30 గంటలకు డాటిన కాన్వోటికి అశోకా హోల్కికి వెళ్ళి పత్రాలపై సంతకాలు జరిపారు.

సమిష్టి ప్రకటన పైన, ఆర్థిక సహకార ఒప్పందం పైన సంతకాలు జరిపాక, శ్రీమతి గాంధి, శ్రీ బ్రెజ్నెవ్‌లు ఆ రెండు పత్రాలను పరస్పరం మార్చుకుని కరచాలనం చేసుకున్నారు. ఉభయులలో ఒక్కరూ ప్రసంగించలేదు.

నెహ్రూపై భారత్ రష్యాల చలనచిత్రం

న్యూఢిల్లీ, డిసెంబరు 10:

భారత—రష్యాల మైత్రికి రూపుదిద్దిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జీవితంపై చలన చిత్రాన్ని భారత, రష్యాల సంయుక్తంగా నిర్మిస్తాయి. ఇది కథాచిత్రం వలెనో, డాక్యుమెంటరీగానో కూడా రూపొందుతుందని రేడియో—సమాచార మంత్రి శ్రీ వసంతసాఠే చెప్పారు. సినిమాటోగ్రఫీ గురించిన ప్రొటోకోల్ (పాలనపరిగా ఈ చిత్రం నిర్మాణ మవుతుంది. పురాణవస్తు శాఖ సమకూర్చే సాధనసామగ్రి, సమాచారం ఆధారంచేసుకుని దీనిని నిర్మిస్తారు.

సభలు-సమావేశాలు

వెస్టిబాయిస్ జూనియర్ కాలేజి స్థాపనం జూబ్లీ సందర్భంగా సాయంత్రం 5.30 గంటలకు కళాశాల ఆవరణలో గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం స్థాపనం జూబ్లీ భవనానికి శంకుస్థాపన చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభిస్తారు. రాష్ట్ర విద్యార్థి మండలి అధ్యక్షుడు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు.

సినీ నేపథ్య గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం బృందంచే సంగీత విభావరి జరుగుతుంది.

★

విశ్వసాహితీవారు వై. ఎం. సి. ఎ. వారాయణగూడలో మద్రాసులోని కేంద్ర సాహిత్య అకాడెమీ ప్రాంతీయ కార్యదర్శి డా. సి. ఆర్. శర్మగారి సాయంత్రం 6 గంటలకు సన్మానిస్తారు. శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహిస్తారు. టూరిజం మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. శ్రీ త్రిపురనేని రామస్వామి సత్కరిస్తారు.

ఆర్డినెన్సు ఉపసంహరణ: డి.ఎస్.ఒ. విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10:

జాతీయ భద్రతా ఆర్డినెన్సును ఉపసంహరించాలని కోరుతూ ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర శాఖ తీర్మానించింది.

ఈ సంస్థ 3వ రాష్ట్ర మహాసభలు ఈనెల 6, 7 తేదీలలో హైదరాబాదులోని తులా భవన్‌లో జరిగాయి. ఈ సభలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి 2 వేలమంది ప్రతినిధులు హాజరైనట్లు సంస్థ కార్యదర్శి శ్రీ సి. వి. సుధీర్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

సోవియట్ అధినేత శ్రీ బ్రెజ్నెవ్ భారత దేశ పర్యటనపై ఒక తీర్మానంచేస్తూ, భారతదేశంపై రష్యా పట్టును ఇంకా బిగించడానికేనని దీనిని విరసిస్తూ, ఆ సభ తీర్మానించింది.

పెంచిన బస్‌చార్జీలను తగ్గించాలని, విద్యా సంస్థలలో ప్రవేశాలకు విశాఖ వసూళ్ళ పద్ధతిని రద్దు చేయాలనీ, ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారికి ఉపకార వేతనాలు ఇవ్వడానికై ఆదాయ పరిమితిని రు. 1వ వేలకు పెంచాలనీ, అర్హత గల వారందరికీ ఉద్యోగం కల్పించాలనీ, ఉపాధ్యాయులపై రుద్దబడిన ప్రజాస్వామ్య విరుద్ధమైన నిబంధనావళిని ఉపసంహరించాలనే తీర్మానాలను కూడా ఈ సభ ఆమోదించిందని శ్రీ సుధీర్ పేర్కొన్నారు.

శాంతివనంవద్ద సంజయ్ అంత్యక్రియలకు ప్రభుత్వం అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 10:

శాంతివనం సమీపంలో శ్రీ సంజయ్ గాంధికి అంత్యక్రియలు జరపడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చినట్లు, వర్క్స్, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ భిష్మనారాయణ్ సింగ్ రాజ్యసభలో తెల్పారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు: మూడుముళ్ల బంధం—సభాష్. చిత్రాణి. మానవుడు మహనీయుడు—ప్రభాత్ 35, అలంకార్, శ్రీదేవి, శోభన. సంధ్య— తారకరామా, మీరా, అంజలి. శుభోదయం — సుదర్శన్ 70. వంశవృక్షం—శాంతి, చిత్రాణి. అమ్మాయి మొగుడు మామకు యుముడు— వెంకటరమణ 70. సర్దార్ పాపారాయుడు— సంగం, రాజేశ్వర్. స్వప్న— సంధ్య 70. గోపాలరావు గారి అమ్మాయి— సుదర్శన్ 35. మొగుడు కావాలి—వెంకటేశ, అజంతా. భక్తకిరియాళ—సాగర్ రామ్. ఆత్మీయుడు—సుభాష్. గోరింటాకు—మీరా, కోడల్లొస్తున్నారు జాగ్రత్త—నర్తకి. బండోడు గుండమ్మ—శారద.

హింది : విషనా—విక్రాంతి, మంజు. ఆశా, స్కైలైన్, సత్యం 70, శ్రీరామ 70, అంబ. దోస్తికా— రామకృష్ణ 35, అనంద్, అల్కా, శీష్‌మహల్. రోజ్‌మీరా— రాయల్. ఆప్‌తో ఐసాతో— దిల్‌షాద్, నూరజహాన్. సంతోషిమా—మినర్వా. సోలా— బసంత్. జాదూ—సన్‌రంగ్. సాదిస్ సాన్‌కే—మనోహర్. ఇండిస్— సంతోష్ 70. ఆపే సూసర్ ఆపే— సన్న 35. రామ్ బలరామ్—ఫర్‌హిన్ 70,కిరోర్, నటరాజ, శ్యామ్ సుధా. కోహినూర్—అశోక్. కాలాసోనా— బాలాజీ. బేరహమ్— షహీన్ 35. ఆంకే—మినిపాలస్. కిస్మత్—జమ్రుద్, సత్యం.దోస్తానా—ప్రభత్ 70, ప్రకాంత్. బాలీ—లత. జానీ దుష్మన్—కల్పన. పర్వరిష్—జియా, మేరా గాన్, మేరా దేశ్—కమల్. లోఫర్—కృష్ణ. సావన్‌కో ఆనేదో—ప్రకాష్.

ఇంగ్లీషు:రెడ్‌సన్—రామకృష్ణ 70.కైమ్ ఆఫ్ టర్‌కైన్—టిపోలి. బాకెడ్—పాజా. పానినే ఇన్ బాంకాక్—పారడైజ. క్రామర్ వర్‌సెస్ క్రామర్—సంగీత్.ది హౌస్ ఆఫ్ గారిబాల్డి — స్టెర్లింగ్ 35. ది ఫ్లైట్—శ్రీనివాస 35.

మలయాళం : పడకుతిర —శ్రీలాండ్. కొమారప్రాయం—లైట్‌హౌస్.

ఉదయం సినిమాలు

తెలుగు:అవేకళ్లు—శాంతి.రామాయణంలో పిడకల వేట— సుభాష్. భక్తకిరియాళ—శ్రీరమణ, సంధ్య70, రాజేశ్వర్, శీష్‌మహల్. స్వప్న—మంజు. శుభోదయం— చిత్రాణి. సంధ్య— అతి. మాభూమి — సుదర్శన్ 35. కుక్క— సుదర్శన్70. పుల్లీశ్వరి— వెంకటేశ. చుట్టాలబ్బాయి:ఠ జాగ్రత్త—సంగం. మూడు ముళ్లబంధం — విక్రాంతి. మొనగాళ్ళకు మొనగాడు — ప్రభాత్ 35. వయసు నిలిచింది— కిషోర్ సినిమా. సీతారామ కల్యాణం— మీరా. అంగడి బొమ్మ. జలకార్. బభ్రువాహన— వెంకటరమణ 70. పరమానందయ్య శిష్యుల కథ — బసంత్. అమెరికాకాదుముడు—శారద. కచిచికామాట్టి—బాలాజీ. సిరాబిదువ:న—శ్రీదేవి. సిల్జ అనిమాలదార్—సంధ. అంతులేని కథ — కల్పన. మంగళగౌరి— సెలెక్ట్. కైగర్‌రాముడు—అంజలి. గండికోట రహస్యం — కమల్. దేవత— నర్తకి.

హింది : బకవుస్ దీ—మినీ సాలెస్. దో ప్రేమీ—నటరాజ. ఖుర్బాని— ప్రభాత్ 70. తరానా—రాయల్. అలీబాబా 40 చోర్—సంతోష్ 70. ఎక్‌బార్ ఫిర్— నవరంగ్. ఆప్ తో ఐసానాతో— ప్రకాంత్. మనోకామనా—సన్న 35. ఖూన్‌కసమ్— జియా. సురఫత్ జోడ్ దిమైనే — అశోక్. సాదిస్‌కో ఆనేదో— సంగీత్. బ్రహ్మచారి— షహీన్35 బందీపోత్— దిల్‌షాద్. సినిమా సినిమా—జమ్రుద్. ఆంథియోకి జహాం కోసీ—ఆనంద్. నపేద్ జాట్— లిబర్టి.

ఇంగ్లీషు:—ఫన్‌విత్‌డిస్ అండు జాన్—సంగీత్ [1-45]

మలయాళం:—పడకుతిర—శ్రీనివాస35.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, డిసెంబరు 10:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా ఉన్నాయి.

బియ్యం క్వింటాలు:		
సాంబారు(కొత్త)2వరకం	రు.	235.00
(పాతవి) 1వరకం	రు.	285.00
జొన్నలు:—		
పచ్చివి	రు.	105.00
తెల్లవి	రు.	158.00
మొక్కజొన్న (లోకల్)	రు.	114.00
రాగులు	రు.	116.00
సజ్జలు	రు.	115.00
గోధుమ బన్సీ	రు.	235.00
పర్చతి	రు.	200.00
కందులు	రు.	285.00
సెనలు	రు.	370.00
ఉలవలు	రు.	163.00
సెనగలు	రు.	575.00
ఆముదాలు	రు.	280.00
మిర్చి మేలురకం	రు.	600.00
పొట్టిరకం	రు.	420.00
ముక్కుకొమ్ములుపొట్టిరకం	రు.	330.00
పొడుగు రకం	రు.	250.00
దళ్లివియలు	రు.	75.00
పండుమిరప	రు.	750.00
ధనియాలు	రు.	520.00
బెల్లం[అనకాపల్లి] రకం	రు.	350.00
కూరగాయలు: 10 కిలోలవెల		
మీరాలాంమండి:—		
ఆలుగడ్డలు	రు.	19.00
టమాటోలు	రు.	18.00
బెండకాయలు	రు.	12.50
వంకాయలు	రు.	12.00
పచ్చిమిర్చి	రు.	12.50
పల్లిపండి		
టమోటోలు	రు.	9.00
బెండకాయలు	రు.	18.00
వంకాయలు	రు.	11.00
పచ్చిమిర్చి	రు.	13.00
మోండా మార్కెట్		
ఆలుగడ్డలు	రు.	18.00
టమోటాలు	రు.	13.50
బెండకాయలు	రు.	20.00
వంకాయలు	రు.	12.00
పచ్చిమిర్చి	రు.	11.00
అరటిపళ్ళు నన్నవి గెల	రు.	15.00
ఆపిల్స్ 100 కి		
మిఠాయి	రు.	50.00
రాయల్ డెలిషియస	రు.	105.00

'బొంబాయి హై' అభివృద్ధికి 40 కోట్ల డాలర్లు ప్రపంచ బాంకు ఋణం ఆమోదం

వాషింగ్టన్, డిసెంబరు 10:

'బొంబాయి హై'ను ఇంకా అభివృద్ధి చేయడం ద్వారా పెట్రోలియం ఉత్పత్తి పెంచే నిమిత్తం భారత్‌కు 40 కోట్ల డాలర్ల ఋణాన్ని ప్రపంచబాంకు ఆమోదించింది. నగరానికి 160 కి.మీ. దూరంలో వున్న చమురు, గ్యాస్ బావుల పూర్తి వినియోగానికి అయ్యే విదేశీద్రవ్యం ఖర్చుకు పెట్టుబడిగా ఈ ఋణం ఉపయోగపడుతుంది.

చమురు— ఇంధన వాయువు సంఘం కృషి ఫలితంగా ఈ ఋణ సహాయానికి బాంకు పాలకవర్గం అంగీకారం తెలిపింది. ఈ ఋణాన్ని 20 ఏండ్లలో తిరిగి చెల్లించాలి. సాలుసరి వడ్డీ 9పైకి శాతం. బొంబాయి హై ప్రాజెక్టుకు 823.2 మిలియన్ డాలర్లు, ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. 1982 మధ్యలో లోజకు 240 వేల బారెల్స్ ఉత్పత్తి సాధించడానికి ఈ ఋణం సహాయపడుతుంది.

ఈ ప్రాజెక్టు ననుసరించి 64 బావులు తవ్వబడుతాయి. 15 ఉత్పాదన వేదికల నిర్మాణం జరుగుతుంది. ప్రాసెసింగ్, నివాస విభాగాలు ఏర్పాటవుతాయి. తీరంలో పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతుంది. ఇంజనీరింగు, ప్రాజెక్టు మానేజ్‌మెంటు సేవలు అందజేయబడుతాయి.

బాంకు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ కలిసి 20 ఋణాలు 1950 నుంచి ఇచ్చాయి. వాటి మొత్తం 1504మి.డాలర్లు. ఇది విద్యుదుత్పాదన నిమిత్తం ఇవ్వబడింది. దీనికి తోడ్పడ్డ 47.4 మి.డాలర్లు రెండు ఋణాలుగా ఇవ్వబడింది.

ఇప్పటి ఋణం భారత్ పెట్రోలియం రంగానికి ఇచ్చిన రెండవ ఋణం. 1977లో 15 కోట్ల డాలర్లు ఇచ్చింది. ఇది మూడవ ఉత్పత్తి వేదిక నిర్మాణానికి తోడ్పడింది.

బలహీన వర్గాలకు మరో మూడున్నర లక్షల ఇళ్లు-రోశయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10:

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం వచ్చే ఏడాది మూడున్నర లక్షల గృహాలు నిర్మించాలని సంకల్పించినట్లు, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య బుధవారం ఉదయం సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియచేశారు.

నర్మమాన సంవత్సరంలో ఈ వర్గాలకు రెండున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నట్లు ఆయన తెల్పారు. ఈ వర్గాల గృహ నిర్మాణానికి యిచ్చే మొత్తాన్ని పెంచాలని యోచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఈ వర్గం ఇళ్ల నిర్మాణానికి ఒక్కొంటికి రు. 200 నగదు, రెండు వందల రూపాయల విలువగల ఆహారధాన్యాలు ఇస్తున్నట్లు ఆయన తెల్పారు. అయితే ఈ మొత్తం ఎంత మాత్రం చాలదని శ్రీ రోశయ్య అంగీకరించారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 19 లక్షల ఇళ్ల కొరత వున్నట్లు ఒక సర్వేలో వెల్లడయిందని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 12 లక్షల మందికి గత ఏడాది నివేశన స్థలాలు యివ్వబడినవని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర గృహ నిర్మాణమండలి 91 పట్టణాల్లో గృహాలు నిర్మించేందుకు 4 వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నదని, ఈ కార్యక్రమం వివిధ దశలలో వుందని శ్రీ రోశయ్య వివరించారు.

91 పట్టణాల్లో ఇళ్లకోసం 49,636 దరఖాస్తులు అందాయని మంత్రి తెలిపారు. గృహనిర్మాణ మండలి వర్తమాన సంవత్సరంలో రు. 30కోట్ల విలువ గల కార్యక్రమాన్ని నిర్వర్తించిందని ఆయన పేర్కొన్నారు. గృహ నిర్మాణ మండలి నిర్మించే ఇళ్లలో 60 నుండి 65 శాతం ఆర్థికంగా బలహీనవర్గాలకు, 25 నుండి 30 శాతం ఇళ్లు స్వల్పాదాయవర్గాల వారికి, 10 శాతం ఇళ్లు మధ్యదాయవర్గాలకు కేటాయింపు జరుగుతున్నాయని శ్రీ రోశయ్య చెప్పారు.

గృహ నిర్మాణమండల వారు స్థల సేకరణలో ఎదుర్కొంటున్న యిబ్బందులను గురించి తాము ఆయా కలెక్టర్లతో చర్చించవలసి వస్తుందని, ఈనెల 13వ గుంటూరు కలెక్టర్‌తో చర్చిస్తానని శ్రీ రోశయ్య చెప్పారు.

జనహితవర్గాల గృహ నిర్మాణ సమస్యలు గురించి చర్చించేందుకు రాష్ట్ర స్థాయిలో నెల రోజుల అనంతరం కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ రోశయ్య పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సహకార గృహ నిర్మాణ సంఘాల సమస్యా ఇంతవరకు ఇళ్లు కట్టుకొనే వారికి రు. 15 కోట్లు ఋణం యిస్తుంది. ఇప్పుడు ఆర్థిక సహకారం పెంచి రు. 20 కోట్లకు పెంచాలని యోచిస్తున్నట్లు ఆయన తెల్పారు. ఈ సంవత్సరంలో 1980—81 సంవత్సరంలో రు. 5 కోట్ల మేరకు ఈ సంస్థ ఋణాలు ఇస్తున్నదని శ్రీ రోశయ్య తెలిపారు.

సమాన్య యిచ్చే ఋణం ఇళ్ల నిర్మాణానికి చాలడం లేదని, సిమెంటు, ఇనుము ధరలు పెరిగాయని కావున ఆ మొత్తాలను పునర్వర్గీకరించే విషయం యోచిస్తున్నట్లు మంత్రి చెప్పారు. స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణానికి యిచ్చే రుణాన్ని రు. 14 వేల నుండి రు. 25 వేలకు, మధ్యాదాయ వర్గాల వారికి యిచ్చే రుణాన్ని రు. 27,500 నుండి రు. 40 వేలు లేదా రు. 45 వేలకు పెంచే విషయం పరిశీలనలో వున్నదని శ్రీ రోశయ్య వివరించారు.

ఆంధ్ర కేసరి విదానాలు అనుసరణీయం: మునుస్వామి

హైదరాబాదు, డిసెంబరు 10:

దేశరాజకీయాలలో విస్మర్తంగా సేవచేసిన స్వర్గీయ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రను ప్రతి రాజకీయ నాయకుడు చదవాలని, ఆయన అనుసరించిన మార్గాలలో నడువవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని పర్యటనశాఖ మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి ఉద్ఘాటించారు.

రాష్ట్ర రజతోత్సవాల సందర్భంగా, రాష్ట్రంలో సాధించిన అభివృద్ధిపై ప్రకాశం అభివృద్ధి అధ్యయనాల సంస్థ ఏర్పాటుచేసిన గోష్ఠి కార్యక్రమంలో మాట్లాడుతూ, శ్రీ ప్రకాశం పంతులు జీవిత చరిత్రను స్మారక సంచికగా ముద్రించవలసిన అవశ్యకత ఉన్నదని ఆయన అన్నారు

సమాచార శాఖ కార్యదర్శి శ్రీ వినోద్‌రావు మాట్లాడుతూ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్నదని, ప్రస్తుతం దేశంలో రాష్ట్రం పారిశ్రామిక రాష్ట్రాలలో ఐదవ స్థానంలో ఉన్నదని, త్వరలోనే నాలుగవ స్థానంలోకి వస్తుందని అన్నారు.

పరిపాలనా యంత్రాంగంలో ప్రజల భాగం పంచుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని ఆయన చెప్పారు.

ప్రొఫెసర్ ఉపాధ్యాయ మాట్లాడుతూ, అస్పృశ్యత ప్రజాస్వామ్యానికే దేశ అ

గంటల పంచాంగం

1980 డిసెం. 11 శుక్రవారం శ్రీ రుద్ర నామ సం. మార్గశిర శుద్ధ పంచమి ది. 10–30, ఉ. షా. వ. 1–43, సూ. సా. 6–46 ల 8–23 క.

1980 డిసెం. 12 శుక్రవారం శుద్ధ షష్ఠి ది. 10–07, శ్రవణం వ. 3–04, సూ. సా. 7–03 ల 8–39 క.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తాను నయంబుపనిమి దా
నొరులకు నది సేయకునికి
నరయుదుమా నరుమ ధర్మనియమములెల్లన్.
(మహాభారతము)

శ్రీ రమ్మదనామసం. మార్గశిర శుద్ధ పంచమి
గురువారం

ఆఫ్ఘనిస్థాన్ : సోవియట్ వైఖరి

భారతదేశం, రష్యాల మధ్య స్నేహభావం అధికంగా ఉన్నట్లు చెప్పని ఈ దేశాల ప్రతినిధులు చాలా తక్కువ మందే ఉంటారు. సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ భారతదేశానికి రావటం ఈ స్నేహభావాన్ని మరింత పెంచటానికే అని కూడా అనవచ్చు. ప్రస్తుతం భారత దేశం, రష్యాల మధ్య కొంచెం అపార్థాలు రావటానికి కారణ మవుతున్న సమస్య ఆఫ్ఘనిస్థాన్ సమస్య. ఈ దేశంలో సోవియట్ యూనియన్ సేనలు ఉన్నాయి. అక్కడి ప్రభుత్వం రష్యాని పాలించేవారి చెప్పుచేతలలో నడుస్తోంది. కొన్ని వందల సంవత్సరాలుగా ఆసియాలో, ఆఫ్రికాలో, దక్షిణ అమెరికా ఖండంలో కొన్ని దేశాలు మూడు నాలుగు యూరోపుదేశాల సామ్రాజ్యాలలో భాగాలుగా ఉంటూవచ్చాయి. సామ్రాజ్యాలలో భాగాలుగా లేని దేశాలు నయితం ఈ యూరోపు దేశాలకే లొంగి ఉండేవి. జాతీయోద్యమాలు ప్రబలి, రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ఎన్నో ప్రాంతాలకి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి కూడా పాత వైఖరులు అంత తేలికగా నశించిపోలేదు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కొన్ని ఆసియా, ఆఫ్రికా దేశాలు స్వతంత్ర దేశాలు అయిపోతే కొన్ని యూరోపు దేశాలు వాటి స్వాతంత్ర్యాన్ని కోలుపోయాయి. బ్రిటన్, ఫ్రాన్సు సామ్రాజ్యాలని స్థాపించటం మొదలుపెట్టిన కాలంలో వాటి సమాజాలు బాగా మారిపోవటం మొదలుపెట్టాయి. అవి తక్కిన దేశాలకన్నా వేగంగానే పరిశ్రమలని అభివృద్ధి చేసుకున్నాయి, ఇతర పరిణామాలు కొన్నిటిని సాధించాయి. ఇరవయ్యవ శతాబ్దం వచ్చేటప్పటికి పాశ్చాత్య దేశాలుగా పిలువబడేవి ఈ భూగోళం మీద ఎక్కువ సంపన్నమయినవిగా గుర్తింపబడ్డాయి. సామ్రాజ్యాలలో పాలింపబడిన దేశాలు వెనుకబడిపోయాయి. అవి అభివృద్ధి చెందుతున్న దేశాలుగా, వర్ధమాన దేశాలుగా, మూడవ ప్రపంచానికి చెందినవిగా వర్ణింపబడుతున్నాయి ఈ శతాబ్దం యొక్క రెండవ దశాబ్దంలో విప్లవాన్ని సాధించిన రష్యా అంతకి మునుపు జారల కింద ఉన్న సామ్రాజ్యాన్ని విస్తరించుకున్నది. సోవియట్ యూనియన్‌లో ఆసియా ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి ఇవన్నీ రష్యాదుపులో ఉంటూ అదేశంలో దేలామణిలో ఉన్న అభివృద్ధి మార్గాలని అనుసరిస్తున్నాయి. దీనా, వియత్నామ్, ఉత్తర కొరియా వంటి దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలో ఉన్నాయి, కాని అవి రష్యా అధీనంలో ఉన్నాయనటానికి వీలు లేదు. పశ్చిమ ఆసియాలో కొన్ని దేశాలలోనూ మార్కిస్ట్ వాదాలని విశ్వసించే వారు అధికారంలో ఉన్నారు. అయినప్పటికీ, ఒక్క ఆఫ్గనిస్తాన్‌లోనే రష్యా నేరుగా కలుగచేసుకుంది. సామ్రాజ్యవాదాన్ని ఎదిరించిన దేశాలలో అగ్రస్థానాన్ని ఆక్రమించే భారత దేశం ఇటువంటి పరిణామాన్ని బలపరదలేదు, బలపరచ లేకపోయినప్పటికీ గట్టిగా ఖండించే స్థితిలోనూ భారతదేశం లేదు. అందుచేతనే ఆఫ్గనిస్తాన్ విషయమయి భారతదేశం అవలంబిస్తున్న వైఖరి "తెర వెనుక"నే ఎక్కువ స్పష్టంగా ఉన్నదని అనుకోవాలి. భారత దేశం కోరుకుంటున్నట్లు ఆఫ్గనిస్తాన్ నుంచి అన్ని విదేశీ సేనలూ త్వరలో తొలగిపోగలవని ఆశించాలి.

ఆదర్శ ఉపాధ్యాయుడు : కట్టిమంచి రామలింగారెడ్డి

ఉపాధ్యాయులు రెండు తరాలవారు ఉంటారు. కొందరు ఉపాధ్యాయులుగా రాణించుటకు తగిన ప్రతిభ, అర్హతలు కలిగివుండి కావలెనని ఉపాధ్యాయ వృత్తిని చేపట్టేవారు, కొందరు మంచి వృత్తిలో ప్రవేశం లభించక అవసరముకొంది ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించేవారు. కీ. శే. కట్టమంచి రామలింగారెడ్డిగారు [1880—1951] ఇందులో మొదటి కోవకు చెందినవారు.

పుట్టు పుట్టగానే పరిశీలించినట్లు, రామలింగారెడ్డిగారు విద్యార్థిగానే తన ప్రతిభను చాటారు. ఆయన కళాశాలలో ప్రవేశించక ముందు, నూటికి పైగా పూకుడు కథలను నేర్చుకున్నారు. బాల రామాయణం, అమరము, భారతము, భాగవతములను చదివారు. ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడారు. తెలుగులో పద్యాలు చెప్పారు. నలోపాఖ్యానం, సర్వలక్షణ సారములు సభ్యసమాజ చేశారు.

ఇంతేకాకుండా, ఆయన పరీక్షలలో పోటీని నెరుగని విద్యార్థి. ఒక వ్యాసం వ్రాసి చదవమన్నప్పుడు, వ్రాయని వ్యాసమును వ్రాసిన దానిని చదివినట్లు చదివిన దిట్ట. ఏ విషయమునైనా కంఠస్థము చేసే అలవాటు ఆయనకు లేదు.

ఆయన కళాశాల విద్యార్థిగా వుండ లమ్మ పురణము అను లక్షణ కావ్యమును, సింగభూపాలీయ కళాపూర్ణోదయమును పైన వ్యాసమును వ్రాశారు. పలు బంగారు పతకములను పొందారు. పేరావంతులు నియమించిన కేంబిడ్జిలో ఏ ఇతర భారతీయ విద్యార్థులు నాటి వరకు పొందని పదవులను పొందారు. తరువాత ఇంగ్లాండు వెళ్లి వివిధ చేయములలో పర్యటించి, వాటి పారిశ్రామిక, విద్యా విధానములను శ్రద్ధగా పరిశీలించారు.

ఈ విధంగా మిక్కిలి ప్రజ్ఞావంతుడు, పండితుడు, స్వతంత్ర యోచనాపరుడు, పరోపకారి అయిన రామలింగారెడ్డికి, సువిశిష్ట హాస్య ధోరణి, మృదు మధుర స్వరం, సమయస్ఫూర్తి, శీల సంపద ఉన్నాయి. కాగా ఆయన వ్యాదువాదిగాను, ఉపాధ్యాయుడుగాను కూడా రాణించగల ప్రతిభావంతుడు. బారిస్టరు కావాలని ఆయన యోచన. కాని ఆయనను కేంబిడ్జిలో గోఖలే యొక్క రాజకీయ పరిణతి, మృదుమధుర వాద దృష్టి, మితభాషణ, ఎక్కువగా ప్రభావితుణ్ణి చేశాయి. దాగా ఆయన గోఖలే నమోఘ ప్రభావము ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించటానికి నిర్ణయించుకున్నారు.

ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యతలు:

విద్యార్థుల విశిష్టతా జ్ఞానమును పెంపొందించుట, వారి జిజ్ఞాసను రేకెత్తించుట, ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యతలని అయన భావము.

విశిష్టతా జ్ఞానమును పెంపొందించుకున్న విద్యార్థులు ఏ విషయమునైనా స్వయముగా పరిశీలించి తమ స్వంత నిర్ణయాలకు రాగలరని, వారి పైన రుద్దబడిన ఇతరుల అభిప్రాయములకంటే వారి స్వంత నిర్ణయాలే వారి నడతను ఎక్కువగా ప్రభావితము చేయగలవని, తాను విద్యార్థులను నిదానాలకు, ప్రచారమునకు బానిసలను చేయదలచలేదని, రామలింగారెడ్డిగారు ఉద్ఘాటించారు.

బోధన యొక్క ఆశయము ఏ విషయమునుగురించియోచాలించిన సమాచార మంతా విద్యార్థుల బుర్రలలోనికి పంపించటం కాదని, ఆ సమాచారంలో వివేకముగా ఎన్నబడిన కొంత భాగమును మాత్రమే వారి దృష్టికి తెచ్చి, వారిజిజ్ఞాసను రేకెత్తించాలని ఆయన సిద్ధాంతము. ఈ విధముగా బోధించి విద్యా సమపార్జన కార్యక్రమమందు విద్యార్థులకు గల శ్రద్ధను ఇమడింపజేసి, స్వయంగా వారికి కావలసినంత విజ్ఞానమును సంపాదించుకొని నిమిత్తము వారు ప్రయత్నములను పదునెక్కునట్లు చేయుట ఉపాధ్యాయుల ధర్మమని అయన విశ్వసము.

ఎల్లప్పుడూ ఉపాధ్యాయులు వెనుక ఉండివిద్యార్థుల చేత ముందడుగు చేయించటం హానికరమని అయన చెప్పారు. స్వతంత్ర యోచన విశాలమునందును, పాండిత్యమును సంపాదించు పద్ధతి యందును, విద్యార్థులకు శిక్షణ అవసరమని చెప్పుచూ, ఇందు నిమిత్తము విద్యార్థులకు సౌకర్యము విద్యాలయములు [గ్రంథాలయముల నెక్కువగా వుపయోగించు సౌకర్యము కొరకు] కావలెను గాని, ఎక్కువ పని దినములు కాదని అయన మైసూరు నివేదికలో నొక్కి చెప్పారు.

వారు విద్యార్థులను పోట్లు వ్రాసుకోవని ప్రోత్సహించటంగాని, వ్రాయమని బలవంతం చేయుటగాని చేసి ఎరుగరు. ముఖ్యమైన విషయములపై మన నోరంజకముగా ప్రసంగించుటపై అయన చేసిన బోధన. వారి ప్రసంగమునందు శ్రద్ధగా విన్నవారు, వారు చెప్పిన విషయములను పునరపిపోవు వారు కాదు.

కాగా ఆయన ఉపాధ్యాయ ప్రపంచములో రఘుపతి వెంకటరత్నంనాయుడు, రాధాకృష్ణపండితుడు, అరవిందఘోష్‌ల వంటి ప్రభావంతుడు.

తరతరాల తెలుగు ఉపాధ్యాయులను కట్టమంచి వారి ఆదర్శ ఉపాధ్యాయ జీవితము ఉత్తేజపరచు గాక!

— అట్లూరు పురుషోత్తం.

పెప్ప

పెప్పుకుంటాడమోగాని, అర్హతలేనివ్యక్తి అను పొగడటం మానవత్వం ఉన్న ఏవ్యక్తి కూడా సమర్థించలేడు. చేసిన తప్పులనుల కప్పిపుచ్చుకుంటూగొప్పవాళ్లుగా చెలామణి అవుతూ నంపాదించే పెప్పు తాత్కాలికమే అవుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనైన అది శాశ్వతం కా[వేర]దు. కొంత మంది ప్రజలు నా ముందు విన్పు కించపరచి మాట్లాడి నా పెప్పును, చేసంటే గిట్టని నీముందు వన్పు కించపరచి నీ పెప్పును, నేనంటే నచ్చకంటే కూడా గిట్టని నిన్నూడో నువిసి దగ్గర పనిద్దర్ని కించపరుస్తూ అతని పెప్పును పొందేవారున్నారు. ఒకడిని తిడుతూ, మరోకణ్ణి పొగడుతుంటే ఏవ్యక్తి అయినా పెప్పు పొందాలని ఆశించడంలో తప్పులేదు. కాని, లేని గొప్పతనాన్ని ప్రదర్శించి పెప్పు పొందాలను కోవడం మూర్కత్వమే అనిపించుకుంటుంది. ఆయా రంగాలలో తాము చేసే మంచి పనుల ద్వారా లభించే పెప్పు తత్వారా ఆ వ్యక్తికి గుర్తింపు లభించటానికి మాయ పడుతుంది.

నాయకుడు తనమాటలతోగాక, తానే నీతిసూత్రాలు వల్లిస్తాడో వాటినే తు.చ. తప్పకుండా ఆచరించి చూపి ప్రజలపెప్పును పొందగలగాలి. విద్యార్థి తన అతి వినయంతోగాక విజ్ఞాన ప్రతిభతో అధ్యాపకుని ఆదరణను సంపాదించగలగాలి.

అధికారంలో ఉన్నవారిని ఇంద్రులతో, చంద్రులతో పోల్చి పొగడుతుంటారు కొందరు [కవులు, ముఖ్యంగా]. దానివల్ల పొగడబడే వ్యక్తి తనను పొగడిన వ్యక్తిని నమ్మనివారు. ఆకాడెమీ కార్యదర్శి శ్రీ అనంతరావు సన్మాన పత్రం చదువుతూ, శ్రీ చినసత్యం గత మూడు దశాబ్దాలుగా దేశ, విదేశాలలో కూచి పూడి నృత్యప్రచారానికి పల్చుతున్న అమూల్య కృషిని కొనియాడారు.

పోర్టుట్రస్టు చైర్మన్ శ్రీ ప్రసాద్ ప్రసంగిస్తూ కూచి పూడి నాట్య సంప్రదాయం ఆంధ్రుల కళా సంపద అని, ఈ కళా సాంప్రదాయాన్ని పరిరక్షించుకొని, అభివృద్ధి చేసుకోవడం ఆంధ్రుల కర్తవ్యం అని అన్నారు. ఈ విషయంలో శ్రీ చినసత్యం చేస్తున్న అమూల్య కృషిని శ్రీ ప్రసాద్ ప్రశంసించారు.

తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ వెంపటి ఇలా అన్నారు. "ఇక్షు నిజానికి సాగరం వంటిదే, దాని లోతు పాతులు తెలుసుకోవడం సాధ్యం కాదు. ఈ మహా సాగరంలో కొద్ది నీరు తీసుకుని అందులో ఈదుతున్నాను. నా విదేశాల పర్యటనలో వివిధ ప్రాంతాలలో నా 15 కూచి పూడి శిక్షణ కేంద్రాలు నెలకొల్పాను. ఆ కేంద్రాలలో అనేక మంది భారతీయులు విదేశీయులు కూచి పూడి నృత్యం లో శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుతం కూచి పూడి శిక్షణకి అధ్యాపకుల కొరత వుంది. కనుక అధ్యాపకులను తయారు చేసేందుకు కృషి చేస్తున్నాను. కూచి పూడి శిక్షణకి, వరి శోధనకి రవీంద్రుని శాంతినికేతనం వంటి సంస్థ ఒక దాన్ని స్థాపించడం నా జీవిత లక్ష్యంగా వుంటుకున్నాను. కూచి పూడి అభివృద్ధికి నిధుల కొరత కూడా వుంది. ఈ లోటు తీర్చడానికి ప్రభుత్వం, ప్రజలు ఉదారంగా ముందుకి రావాలి"

శ్రీ శాస్త్రి వందన సమర్పణదావేశారు. సమాజేశ స్థానానికి శ్రీ వెంపటి చినసత్యాన్ని శ్రీ దోమాడ చిట్టి అప్పాయి బృందం నాద స్వర వాద్యంతో పూర్ణంగా ఊరేగింపుగా వేదికకు వచ్చారు. అనేక మంది ఆయన్ని పుష్పమాలాంకృతులను చేశారు.

వెంపటికి సన్మానం

హైదరాబాదు, డిసెంబరు 10 : శ్రీ వెంపటి చినసత్యం గారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదు గౌరవించిన సందర్భం పురస్కరించుకుని హైదరాబాద్ కూచిపూడి ఆర్ట్ అకాడెమీ విద్యార్థులు, విద్యార్థినులు ఘనంగా సన్మానించారు. సభకు హైకోర్టు న్యాయమూర్తి మాధవరెడ్డిగారు అధ్యక్షత వహించారు. అకాడెమీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. గంగాధర రావు, శ్రీ ఎం. గోపాలకృష్ణ, శ్రీ ఎం. నీలకంఠ రెడ్డి, నాట్యాచార్య శ్రీ వేదాంతం జగన్నాథ శర్మ, శ్రీపాద పినాకపాణిశాస్త్రి ప్రసంగించారు.

జస్టిస్ మాధవరెడ్డిగారు ప్రసంగిస్తూ "మా చిన సత్యానికి సన్మానపుష్పాన్ని రావడం అంటే మా అందరికీ సన్మానమే. మా కూచిపూడి నాట్యానికే బిరుదు గౌరవం లభించినట్లు" అని అభినందించారు. హైదరాబాద్‌లోని కూచిపూడి ఆర్టు అకాడెమీ ప్రిన్సిపాల్ కుమారి శోభానాయుడు విద్యార్థినీ విద్యార్థి బృందం తరపున శ్రీ సత్యం గారికి మాలిక సమర్పించారు. అకాడెమీ విద్యార్థి "మాస్టర్ రవణ" సన్మాన పత్రం చదివి సమర్పించగా, శ్రీ వెంపటి చినసత్యం అప్పటి మిత్రులు వి. ఎస్. గాడె వేయి సూచనల పోర్టు బహూకరించారు.

శ్రీ సత్యం తమకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ "ఆంధ్ర విశ్వవిద్యాలయం అభిమాన కళాప్రపూర్ణ కంటె మా పిల్లలు నిర్మాణం చేసిన ఈ పెద్ద సన్మానం నన్ను ఆశ్చర్య పరిచివేసింది అన్నారు. ఈ కళా ప్రపూర్ణుడన్న కూచిపూడి నాట్యానికే ఒక గుర్తింపు లభించింది" అన్నారు. తమకు సన్మానం నందుకు సమర్పణ చేసిన సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

'నాట్యకళాసాగర' బిరుదు

విశాఖపట్నం, డిసెంబరు 10: విశాఖపట్నంలో గత దశాబ్దం లోజల సంధి 'విశాఖ నాట్యమండలి' అకాడెమీ వారి ఆధ్వర్యాన జరుగుతున్న సంగీతోత్సవాలు సందర్భంగా 3 వ రోజున సుప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు శ్రీ వెంపటి చిన సత్యంకి 'నాట్య కళాసాగర' అనే బిరుదును ఇచ్చి అకాడెమీ వారు సన్మానించారు. సభకు శ్రీ టి. ఎస్. ప్రసాద్ (ట్రస్టు చైర్మన్) అధ్యక్షత వహించారు.

సన్మాన సభ కుమారి సంగీత నారద ప్రార్థనతో ప్రారంభం అయింది. అకాడెమీ కార్యదర్శి శ్రీ వి. అప్పలరాజు స్వాగతమిచ్చారు. అకాడెమీ అధ్యక్షులు శ్రీ కందుర్తి రామచంద్రరావు శ్రీ చినసత్యాన్ని బంగారు పతకం, కాశ్మీర శాలువ, చందనపు పూలదండ, పుష్పాలు బహూకరించారు.

డ్రాయింగ్ టీచర్లకు గ్రేడు 1 స్కేలుకి సిఫారసు

హైదరాబాదు, డిసెంబరు 10: రాష్ట్ర విద్యాశాఖామాత్యులు శ్రీ భవనం వెంకటరామరెడ్డి, విద్యాశాఖ డైరెక్టరు శ్రీ పి. ఆదినారాయణ, విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీమతి రోజెర్లో, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు, తదితర ఉన్నత అధికారులతో ఆంధ్రప్రదేశ్ డ్రాయింగ్ టీచర్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. సంజీవ రావు, ప్రధానకార్యదర్శి శ్రీ టి. భద్రాచారి ఈనెల 3వ తేదీనచేసిన విజ్ఞప్తిగా (గ్రేడ్ 1 స్కేలు సమలు చేయటకు, డ్రాయింగ్‌కు కావలసిన సరికరాల (గదులు, ప్రదేశం, డ్రాయింగ్ బోర్డులు, డ్రాయింగ్ టేబుళ్లు, (పెడెస్టల్ ఫ్యాన్లు) ఉద్యోగుల, (పెడెస్టల్ ఫ్యాన్లు) అధికారులు తీరుచేశారు. టెక్నికల్ క్వాలిఫికేషన్సు) అదనపు సాంకేతిక విద్యా అర్హతలు గల వారికి ఇంక్రిమెంటు యిచ్చుటకు, డ్రాయింగురో నిర్దిష్టమైన సిలబసును రూపొందించుటకు, అంగీకరించి త్వరలో ఉత్తరులు పంపుటకు హామీ యిచ్చారు.

ఈ చర్చలలో ఆర్టు అండ్ క్రాఫ్టు అసోసియేషన్ వారు పాల్గొని పై విషయములో సహకరించుదుందులు, శ్రీ పి. భుజంగరావు, ఎం. ఎస్. పి., శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు, ఎం. ఎస్. పి. సహకరించుదుందులు రాష్ట్ర డ్రాయింగ్ టీచర్ అసోసియేషన్ (సంఘాధ్యక్షులు శ్రీ టి. భద్రాచారి కార్యదర్శి అధికారులు తీరుచేశారు.

పిల్లల బెదురు తప్ప ఆదాయం లేని పంతుళ్ళు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10: టీచర్లకు పిల్లల బెదురుతప్ప ఆదాయం ఏమీ ఉండదని ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య చమత్కరించారు.

రాష్ట్ర విద్యాశాఖాధికారుల సమావేశాన్ని మంగళవారం ఆయన ప్రారంభిస్తూ, డి. ఇ. ఒ. లు ఉపాధ్యాయులను తరచుగా బదిలీ చేస్తూఉంటారనీ, వారేమో రెవెన్యూ, ఎక్సైజు, వాణిజ్య పన్నులశాఖవారు కారనీ, వారికి స్థిరత బెదురు తప్ప ఆదాయంఏమీ ఉండదని నవ్వుతూ అన్నారు. ఉపాధ్యాయులు సక్రమాలు దగ్గరగా ఉంటే వారిని బదిలీ చేయవచ్చునని ఆయన అన్నారు.

సంచిగాలేని ఉపాధ్యాయులను తరచుగా డి. ఇ. ఒ. లు బదిలీ చేస్తూ ఉంటారనీ, బదిలీ చేయడం శిక్షగాదనీ, బదిలీ చేస్తే వారిలో ఉన్న లోపాలు మరోచోట కూడా వ్యాపించే ప్రమాదం ఉన్నదని ఆయనఅన్నారు. అటువంటి లోపాలు గల ఉపాధ్యాయులను రిటైర్ చేసెయ్యండని ముఖ్యమంత్రి డి. ఇ. ఒ. లకు సంహా ఇచ్చారు.

"ఇది ఇలా ఉండగా, డి. ఇ. వో. లను బదిలీ చేయమని టీచర్లు అంటూ ఉంటారు. దేశంలో ఈ ట్రాన్స్‌ఫర్లు పెద్ద సమస్య అయిపోయింది" అని శ్రీ అంజయ్య అన్నారు. "నీటిపారుదలశాఖలో పొద్దంతా ట్రాన్స్‌ఫర్లే. పోలీస్‌శాఖలో నేను ఇంకా చూడలేదు. నాకంతా "సెటిల్ అయినట్లున్నారు" అని ముఖ్యమంత్రి సమర్థించారు.

ఆర్థికాలు

మనది అధ్యక్ష పాలనా పద్ధతే

ఆర్యా, ముఖ్యమంత్రిగాఉంటూ ఎన్నికలో విజయం సాధించిన అంతూలేగారు అధ్యక్ష పాలనా పద్ధతికి ప్రజలు సుముఖంగా ఉన్నారని, అందువల్లే తనను గెలిపించారని చెప్పడం చూస్తే నవ్వు వస్తుంది. వోడిపోయి ఉంటే దానికి కారణం విదేశీ హస్తం, ఏజెంటో అని అనేవాడు. తమ ప్రాంతం బాగుపడడానికి ఏ పద్ధతులు అవలంబించాలనో తెలియని నాయకులు, ఏ ప్రాంతం వారిని మంత్రిగా ఎన్నిక చెయ్యాలో నిర్ణయం తీసుకోలేని మన నాయకులు, ఎక్కడో ఉన్న తమ అధ్యక్షురాలి నిర్ణయానికి వదిలివేసి, ఫరల పెట్టుదలకు, అల్లర్లకు ప్రతిపక్షాలే కారణమని తమ అధ్యక్షురాలు పలికే ప్రతి మాటకు అవును అని వత్తాసు పలికే మన నాయకులు ఉన్న మనదేశం అధ్యక్ష పాలనా పద్ధతిలోనే ఉన్నదని చెప్పవచ్చు. తమ సీట్లు తాము గెలుచుకుని, ఇంకరుముందు ఉన్న రెండు సీట్లు భారతీయ జనతాపార్టీ గెల్చుకుంది. మరి ఆ ప్రాంత నియోజకవర్గ ప్రజలు అధ్యక్ష పాలనను వ్యతిరేకిస్తున్నట్లే కదా మరి. దీనికి కారణం విదేశీ హస్తం విదేశీ ఏజెంటో అని మన అంతూలేగారు రేపట్టిన అన్నా అశ్చర్యంలేదు. ప్రజల బాగోగులు పట్టించుకో కుండా, పదవికోసం అమరుగా ఎన్నికలు నిర్వహించుచున్న మన ప్రభుత్వం మననాయకుల ఆ పాలనా బాగుంటుంది- ఈ పాలనా బాగుంటుంది అనే మాటలు కట్టిపెట్టి దేశ పురోభివృద్ధికి తోడ్పడుమని కోరుచున్నాను.

కె. మురళీధర్, 18–103, తాలూకాఫీసు దగ్గర, పత్తికొండ [కర్నూలు].

తెలుగు అపహాస్యం

ఆర్యా, 25.11.80న ఆంధ్రపత్రిక, దినపత్రికయందు ప్రచురించబడిన వెల్దర్తి మాణిక్యరావుగారి ఆంధ్ర రాష్ట్రావతరణం తరువాత అవసరాన్ని పాలైన అంశాలుపనే వ్యాసం చదివిఉన్నాను. కాని మన ప్రాంత [రాష్ట్ర] భాషను, సంస్కృతిని ఉద్ధరించుకొనుటకు మన మంతా ప్రయత్నించాలి. కాని అది ఎంత వరకు అనేది సమస్య. ఉదాహరణకు ప్రస్తుతము పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులో తెలుగు మీడియం ప్రవేశపెట్టి ఉన్నారు. కాని అది మన రాష్ట్రానికే పరిమితమయి పోతుంది. ఇతర రాష్ట్రానికి లేదు, దేశానికి వెళ్లాలంటే భాషా సమస్య— అంతే కాక మిగతా ప్రపంచమంతా అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషులోనే ఉంటుంది. అలాగే కిలోలు— ఇంచీలు అంకెలు. ప్రస్తుత తెలుగు అంకెల సమర్థవంతమైనవి. మనం తెలుగు అంకెలు పేర్చుకొనవచ్చు. కాని దానికి రాష్ట్ర అధికార అంకెలుగా చేయుట వలన మరల ఇతర ప్రాంతాలలో విభేదాలు, అలాగే సెక్రెటేరియట్ నందు ఒక విభాగంలో తెలుగును ప్రవేశపెట్టి ఉన్నారు. మరి అది ఎంత వరకు సఫలీకృతం కాగలదు? మన కార్యము చేపట్టినను, బాధ్యతగల అంతర్భాగమే అవగాహన మనుగడ అయుములను దృష్టిలో ఉంచుకుని కొంత విద్యాపేత్రలు— డిక్షనరీలతో సంప్రదించి నిర్ణయములను గైకొనుట అవసరమైన అన్ని విషయములందు [ప్రభుత్వ పరంయిన నిర్ణయాలను గైకొనాలి అనుకున్నాడను.

సంబోరు పీటర్ స్కూల్స్, పిల్లుట్ [గుంటూరు].

హరిజనులలో అంటరాని తనము

ఆర్యా, ముఖ్యమంత్రిగాఉంటూ ఎన్నికలో విజయం సాధించిన అంతూలేగారు అధ్యక్ష పాలనా పద్ధతికి ప్రజలు సుముఖంగా ఉన్నారని, అందువల్లే తనను గెలిపించారని చెప్పడం చూస్తే నవ్వు వస్తుంది. వోడిపోయి ఉంటే దానికి కారణం విదేశీ హస్తం, ఏజెంటో అని అనేవాడు. తమ ప్రాంతం బాగుపడడానికి ఏ పద్ధతులు అవలంబించాలనో తెలియని నాయకులు, ఏ ప్రాంతం వారిని మంత్రిగా ఎన్నిక చెయ్యాలో నిర్ణయం తీసుకోలేని మన నాయకులు, ఎక్కడో ఉన్న తమ అధ్యక్షురాలి నిర్ణయానికి వదిలివేసి, ఫరల పెట్టుదలకు, అల్లర్లకు ప్రతిపక్షాలే కారణమని తమ అధ్యక్షురాలు పలికే ప్రతి మాటకు అవును అని వత్తాసు పలికే మన నాయకులు ఉన్న మనదేశం అధ్యక్ష పాలనా పద్ధతిలోనే ఉన్నదని చెప్పవచ్చు. తమ సీట్లు తాము గెలుచుకుని, ఇంకరుముందు ఉన్న రెండు సీట్లు భారతీయ జనతాపార్టీ గెల్చుకుంది. మరి ఆ ప్రాంత నియోజకవర్గ ప్రజలు అధ్యక్ష పాలనను వ్యతిరేకిస్తున్నట్లే కదా మరి. దీనికి కారణం విదేశీ హస్తం విదేశీ ఏజెంటో అని మన అంతూలేగారు రేపట్టిన అన్నా అశ్చర్యంలేదు. ప్రజల బాగోగులు పట్టించుకో కుండా, పదవికోసం అమరుగా ఎన్నికలు నిర్వహించుచున్న మన ప్రభుత్వం మననాయకుల ఆ పాలనా బాగుంటుంది- ఈ పాలనా బాగుంటుంది అనే మాటలు కట్టిపెట్టి దేశ పురోభివృద్ధికి తోడ్పడుమని కోరుచున్నాను.

కె. మురళీధర్, 18–103, తాలూకాఫీసు దగ్గర, పత్తికొండ [కర్నూలు].

తెలుగు అపహాస్యం

ఆర్యా, 25.11.80న ఆంధ్రపత్రిక, దినపత్రికయందు ప్రచురించబడిన వెల్దర్తి మాణిక్యరావుగారి ఆంధ్ర రాష్ట్రావతరణం తరువాత అవసరాన్ని పాలైన అంశాలుపనే వ్యాసం చదివిఉన్నాను. కాని మన ప్రాంత [రాష్ట్ర] భాషను, సంస్కృతిని ఉద్ధరించుకొనుటకు మన మంతా ప్రయత్నించాలి. కాని అది ఎంత వరకు అనేది సమస్య. ఉదాహరణకు ప్రస్తుతము పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులో తెలుగు మీడియం ప్రవేశపెట్టి ఉన్నారు. కాని అది మన రాష్ట్రానికే పరిమితమయి పోతుంది. ఇతర రాష్ట్రానికి లేదు, దేశానికి వెళ్లాలంటే భాషా సమస్య— అంతే కాక మిగతా ప్రపంచమంతా అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషులోనే ఉంటుంది. అలాగే కిలోలు— ఇంచీలు అంకెలు. ప్రస్తుత తెలుగు అంకెల సమర్థవంతమైనవి. మనం తెలుగు అంకెలు పేర్చుకొనవచ్చు. కాని దానికి రాష్ట్ర అధికార అంకెలుగా చేయుట వలన మరల ఇతర ప్రాంతాలలో విభేదాలు, అలాగే సెక్రెటేరియట్ నందు ఒక విభాగంలో తెలుగును ప్రవేశపెట్టి ఉన్నారు. మరి అది ఎంత వరకు సఫలీకృతం కాగలదు? మన కార్యము చేపట్టినను, బాధ్యతగల అంతర్భాగమే అవగాహన మనుగడ అయుములను దృష్టిలో ఉంచుకుని కొంత విద్యాపేత్రలు— డిక్షనరీలతో సంప్రదించి నిర్ణయములను గైకొనుట అవసరమైన అన్ని విషయములందు [ప్రభుత్వ పరంయిన నిర్ణయాలను గైకొనాలి అనుకున్నాడను.

సంబోరు పీటర్ స్కూల్స్, పిల్లుట్ [గుంటూరు].

హరిజనులలో అంటరాని తనము

ఆర్యా, ముఖ్యమంత్రిగాఉంటూ ఎన్నికలో విజయం సాధించిన అంతూలేగారు అధ్యక్ష పాలనా పద్ధతికి ప్రజలు సుముఖంగా ఉన్నారని, అందువల్లే తనను గెలిపించారని చెప్పడం చూస్తే నవ్వు వస్తుంది. వోడిపోయి ఉంటే దానికి కారణం విదేశీ హస్తం, ఏజెంటో అని అనేవాడు. తమ ప్రాంతం బాగుపడడానికి ఏ పద్ధతులు అవలంబించాలనో తెలియని నాయకులు, ఏ ప్రాంతం వారిని మంత్రిగా ఎన్నిక చెయ్యాలో నిర్ణయం తీసుకోలేని మన నాయకులు, ఎక్కడో ఉన్న తమ అధ్యక్షురాలి నిర్ణయానికి వదిలివేసి, ఫరల పెట్టుదలకు, అల్లర్లకు ప్రతిపక్షాలే కారణమని తమ అధ్యక్షురాలు పలికే ప్రతి మాటకు అవును అని వత్తాసు పలికే మన నాయకులు ఉన్న మనదేశం అధ్యక్ష పాలనా పద్ధతిలోనే ఉన్నదని చెప్పవచ్చు. తమ సీట్లు తాము గెలుచుకుని, ఇంకరుముందు ఉన్న రెండు సీట్లు భారతీయ జనతాపార్టీ గెల్చుకుంది. మరి ఆ ప్రాంత నియోజకవర్గ ప్రజలు అధ్యక్ష పాలనను వ్యతిరేకిస్తున్నట్లే కదా మరి. దీనికి కారణం విదేశీ హస్తం విదేశీ ఏజెంటో అని మన అంతూలేగారు రేపట్టిన అన్నా అశ్చర్యంలేదు. ప్రజల బాగోగులు పట్టించుకో కుండా, పదవికోసం అమరుగా ఎన్నికలు నిర్వహించుచున్న మన ప్రభుత్వం మననాయకుల ఆ పాలనా బాగుంటుంది- ఈ పాలనా బాగుంటుంది అనే మాటలు కట్టి

తెలంగాణాలో శాశ్వత క్షామ నివారణకు జరుగుతున్న కృషి : అనంతరెడ్డి వివరణ

కరీంనగరు, డిసెంబరు 10:

తెలంగాణా ప్రాంతంలో శాశ్వత క్షామనివారణకు సాధ్యమైనన్ని చర్యలు కొనసాగుతున్నట్లు తెలంగాణా ప్రణాళిక, అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ కె. అనంతరెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేశారు.

పోరుపాడు ఇంజనీయరింగ్ స్కూలు నిర్మాణం ప్రకారం 200 టి. ఎం. సి. ల నీటిని ఉపయోగించి విడుదల చేయగల్గినప్పటికీ ప్రస్తుతం నిర్మించిన కాలువల 1100 క్యూసెక్కుల నీటినుమాత్రం రిజర్వాయర్ పరిధిలో ఉండడం దుర్భిక్షపరిస్థితి అని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

ప్రస్తుత శ్రీరాంసాగర్ కాలువను వెడల్పు చేసినట్లయితే 200 టి. ఎం. సి. నీటిని పూర్తిగా వినియోగించుకునే అవకాశం కలుగుతుందనీ, జూన్, సెప్టెంబరు మాసాలలో అధికంగా పొంగిపొరలే నీటిని కూడా నల్గొండజిల్లా ఎరువు తరలించే వీలుంటుందని ఆయన అన్నారు.

కమిటీసభ్యులు, శాసన సభ్యులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ నీటిపారుదల పథకాన్ని ఒకదాన్ని తలపెట్టి మేములవాడ, సిరిసిల్ల, గంగాధర తాలూకాలకు నీటిసౌకర్యం కలిగించాలని అన్నారు. ప్రాజెక్టు ప్రాంతంలో కాలువల స్థానాన్ని కొనసాగిస్తూ ఉండాలని శాసన సభ్యుడు శ్రీ గోవర్ధన రెడ్డి సూచించారు.

రామగుండం నియోజకవర్గంలో గోదావరిపై వంతెనవద్ద, సింగరేణికాలనీస్, రామగుండం ఎన్. టి.సి.సి. స్పిన్నింగ్ మిల్స్, బసంత్‌నగర్ సిమెంట్స్‌కు 10 క్యూసెక్కుల నీటిని వాడడానికి అవకాశం ఉంటుందని శాసన సభ్యుడు శ్రీ సి. నారాయణ రెడ్డి సలహా ఇచ్చారు.

కమిటీ సభ్యులు శ్రీయుతులు డి. సర్వయ్య, నరసింహారెడ్డి, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, సీనియర్ ఇంజనీరు లదిరరులు కూడా పాల్గొన్నారు. (హి. స.)

కాంట్రాక్టు లేబరు వేతనాల హెచ్చింపునకు వినతి

గోదావరిఖని, డిసెంబరు 10:

[illegible] రామగుండం ఎన్.టి.పి.సి.లో [illegible] కార్మికులు ఘనమైన [illegible] యుతులు అధ్యక్షత ఇటీవల జరిగిన సమావేశం డిమాండ్ చేసింది.

పైపులూళ్లు, బరియాకార్మికులతో 12 గంటలు పనిచేయించుకుంటూ సరైన గృహ, వైద్య సౌకర్యం కలిపించడం లేదని కాంట్రాక్టర్లు వారిచేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని శ్రీ రఘురాములు ఆరోపించారు.

పండుగసెలవులుఇవ్వాలనీ, కాంట్రాక్టు లేబర్‌కు ప్రభుత్వం నిర్మించినట్లు అమలుపరచాలనీ, రేషన్షాపులో సమ్మకు దినవారీ ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఎన్. టి. పి. సి. ప్రాజెక్టులో భూములు కోల్పోయినవారికి ఉద్యోగాలు ఇవ్వాలనీ, ఆయన కోరారు. కార్మిక నాయకులు శ్రీయుతులు కె. రామకృష్ణారావు, నారాయణభట్ కూడ పాల్గొనారు.

పాఠశాల గదులకు ప్రారంభోత్సవం

కరీంనగర్, డిసెంబరు 10

కరీంనగర్ పట్టణంలో ప్రజల విరాళాలతో నిర్మించబడిన జవహర్‌నగర్ వాడి ఉన్నత పాఠశాల నాలుగు గదుల భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎస్. శర్మ ఈ నెల 8 న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి డిస్ట్రిక్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ అధ్యక్షుడు వహించారు. పనికి అవిరామ కృషి చేస్తున్న గ్రామస్థులు మరో నాలుగు గదుల భవన నిర్మాణానికి తోడ్పడగలని జిల్లా కలెక్టరు శ్రీ శర్మ హామీ ఇచ్చారు.

పన్నేండు సంవత్సరాల నుండి అనాథలవారు జానియర్ కళాశాల, డిగ్రీ కళాశాలను ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు.

పాఠశాల భవన నిర్మాణానికి సహకరించిన వారందరికీ ప్రధానోపాధ్యాయుడు శ్రీ గార్లపాటి తిరుపతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నెహ్రూ యువజన కేంద్రం యూత్ కోఆర్డినేటర్ శ్రీ వి. రామారావు మాట్లాడారు. శ్రీ మురళయ్య వందన సమర్పణ చేశారు. (హి. స.)

జీపు—బస్సు ప్రమాదం: యు. డి. సి. మృతి

కరీంనగరు, డిసెంబరు 10

కరీంనగరు ప్రజా పనుల శాఖలో యు.డి.సి. గా పనిచేస్తున్న శ్రీ ఆంతోని క్రూసు గత ఆరవ లేదీన కార్యాలయం పనిమీద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుతో జగిత్యాల వెళ్లుండగా రోడ్డు రవాణా సంస్థ జీపును హోర్ చేసినప్పుడు జరిగిన ప్రమాదంలో మరణించాడు. శెలవు రోజున పనిచేసి మృతి చెందిన శ్రీ ఆంతోని దహన సంస్కారానికి ఖర్చు మంజూరు చేయలేదని తెలంగాణా ఎన్. జి. వోం సంఘం ఆరోపించింది. (హి. స).

గాంధి యువజనసంఘం ప్రారంభం

కరీంనగర్, డిసెంబరు 10:

కరీంనగర్ జిల్లా వేములవాడ తాలుకా రుద్రంగి గ్రామంలో యువకులు ఏర్పాటు చేసుకున్న గాంధి యువజన సంఘానికి యువజన నాయకుడు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు ఈ నెల 5 న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ మదుసూధన రెడ్డి అధ్యక్షత వహించారు.

నెహ్రూ యువక కేంద్రం యూత్ కోఆర్డినేటర్ శ్రీ వి. రామారావు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టవలసిందిగా యువకులను కోరారు. శ్రీ జగన్‌మోహన్‌రావు స్వాగతం పలికారు. శ్రీ గంగారెడ్డి వినోదిక చదివారు. డాక్టర్ గంగారాం, శ్రీ రవి కిరణ్, శ్రీ గణపతి కూడా మాట్లాడారు. శ్రీ శంకరయ్య వందన సమర్పణ చేశారు. (హి. స.)

మహిళా సూపర్ బజార్ దుకాణాల సముదాయానికి శంకుస్థాపన

కరీంనగరు, డిశంబరు 10:

కరీంనగరు అంజనీ మహిళా సూపర్ బజారు నిర్మించనున్న దుకాణాల సముదాయానికి రాష్ట్ర సహకార సంఘం రిజిస్ట్రార్ శ్రీ అబ్దుల్ కరీంఖాన్ గత ఏడవ లేదీన శంకుస్థాపన చేశారు.

సూపర్‌బజారు అధ్యక్షురాలు శ్రీమతి అన్నపూర్ణమ్మ నివేదిక సమర్పిస్తూ 250 మంది సభ్యులతో 18 వేల వాటాధనంతో ప్రారంభించిన సూపర్‌బజారు నేడు 23 వేల రూపాయల వార్షిక భవాన్ని 350 మంది సభ్యులను కలిగి ఉన్నదని తెలిపారు.

గత సంవత్సరం సూపర్‌బజారుకు రాష్ట్ర ప్రభుత్వం వాటాధనం క్రింద 25 వేల రూపాయలను మంజూరు చేయగా జిల్లా కేంద్ర సహకార బాంకు వారికై 50 వేల రూపాయలను సమకూర్చింది. సూపర్ బజారు 36 లక్షల రూపాయలతో వ్యాపారాన్ని సాగిస్తున్నది. జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎస్. శర్మ హాజరైనారు. (హి. స.)

పారిశుద్ధ్యం లేని సుల్తానాబాదు

ఎల్లారెడ్డి, డిసెంబరు 10 :

సుల్తానాబాదు గ్రామ పంచాయితీ నుండి రాలూకా స్థాయికి ఎదిగినప్పటికీ ఏమాత్రం పారిశుద్ధ్యం గురించి పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

సుల్తానాబాదు వ్యాపార కేంద్రంగా కూడా ప్రాముఖ్యత సంతరించుకుంటూ ఉన్నది. లోపల పరిశుభ్రంగా ఉండవు. ఎక్కడి చూస్తే అక్కడే చెత్తచెదారం కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంది. పందులు, కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగి మనుష్యులను దాదాపుగా తరుముతూనే తిరుగుతుంటాయి.

కూరగాయలు, మాంసం మార్కెట్టులో పందులు, కుక్కలు యదేచ్ఛగా తిరుగుతూ దర్శనమిస్తాయి.

వెంటనే పారిశుద్ధ్య అధికారులు చర్యలు గైకొనవలసి ప్రజారోగ్యం దెబ్బతినే అవకాశముందని ప్రజలు హెచ్చరించారు.

లేడీడాక్టరు లేక మహిళల అవస్థ

సుల్తానాబాదు ఎస్సెస్సీ ఆసుపత్రిలో లేడీ డాక్టరు లేక స్త్రీలు నానాబాధలు పడుతున్నారు.

కొన్ని కొన్ని జబ్బులను డాక్టర్లకు చెప్పలేకపోతున్నామని, దీనిలో ప్రమాద పరిస్థితి ఏర్పడుతున్నదనీ, తక్షణం లేడీ డాక్టరును నియమించాలని స్త్రీలు విజ్ఞప్తి చేశారు.

పౌర సరుకులపాలు ఉన్నప్పటికీ చక్కెర, కిరోసిన్ వంటి నిత్యావసర వస్తువులు అతిక్కువగానో లేక ఇవ్వనపోవడమో చేస్తున్నారనీ, ఈ విషయంలో అధికారులు తగిన చర్య గైకొనాలని ప్రజలు కోరారు. [హి.స.]

వేములవాడ సుల్తానాబాద్‌లో ప్రారంభమై ఆరు మాసాలైంది. నామటికీ విజృంభిస్తున్నది. పోలీసులు ఒక్కసారి కూడా ఎవరినీ పట్టుకొని కోర్టుకు అప్పగించడానికి ప్రయత్నిస్తున్నారని సుల్తానాబాదు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. రాంరెడ్డి ఆరోపించారు.

సుల్తానాబాద్ బస్సుస్టాండు వద్ద కళాశాల, మార్కెట్ ఉన్నందు వల్ల లక్షలాది రోడ్లపై సంచరిస్తూ ఉంటారు. కరీంనగరు, గోదావరి ఖని, మంథని వెళ్లే బస్సులు, ఇతర వాహనాలు సుల్తానాబాదు మీదుగా తిరుగుతుంటాయి. దీనివల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. బస్సుస్టాండు వద్ద స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. [హి.స]

సత్యనారాయణరావుకు సన్మానం

కరీంనగర్ జిల్లా న్యాయాలలో పెట్లపెంటి సభ్యుడు, అభిభారం ఇందిరాకాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణరావును ప్రజలు సన్మానించారు. సభకు కార్మికమంత్రి శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీ కె. నారాయణ స్వాగతం చెప్పారు. వివిధ సంఘాల సభ్యులు శ్రీ రావుకు పూలమాలలు వేశారు.

శ్రీ అనంతరాములు [ఎం. పి.], శ్రీ బి. వెంకటేశ్వరరావు [ఎం. ఎల్. ఏ.], బి. డి. వో. శ్రీ కె. కనకయ్య ఆర్య, శ్రీ కె. నారాయణ, శ్రీ ఎం. ఎ. నరసింహారెడ్డి, శ్రీ సత్యనారాయణరావు సేవలను ప్రస్తుతించారు.

మల్యాలకు రక్షిత నీటిసరఫరా, మల్యాల సౌకర్యం వెంటనే కల్పించవలసినదిగా శ్రీ రావు మంత్రిని కోరారు. తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

సుల్తానా బాద్‌లో కబాడి పోటీలు

సుల్తానాబాద్‌లో జనవరి 9 నుండి 11 వరకు కరీంనగర్ జిల్లా స్థాయి కబడి పోటీలు జరుగుతాయి. విజేతలకు రోలింగ్ షీల్డుతో పాటు ఎడివిగా బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఎంట్రీ ఫీరులు ఈనెల 31 లోగా శ్రీ అబ్దుల్‌ఖాదర్, కరస్పాండెంట్, నెహ్రూ యూత్ క్లబ్ సుల్తానాబాద్—505185 కరీంనగర్ జిల్లా అడ్రసుకు పంపాలి. ఇతర వివరాలు కూడా ఆయనతో సంప్రదించాలి.

నాగర్‌కర్నూలులో మల్బరీ క్షేత్రం

మహబూబ్‌నగర్, డిసెంబరు10 :

మహబూబునగర్‌జిల్లా నాగర్ కర్నూలులో రు. 1.90 లక్షల వ్యయంతో 5.22 ఎకరాలలో మల్బరీ పెంపక క్షేత్రము ఏర్పాటు చేయుటానికి మంజూరు ఇవ్వబడిందని పట్టుపరిశ్రమ సమీపు సంచాలకుడు శ్రీ ఎన్. చంద్రయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఇప్పటికై ఎంపిక చేయబడిన 75 మందిలో 25 మంది పెద్యాల్లు కులాలకు చెందిన వారని, వీరు నాగర్ కర్నూలు జిల్లాలో సమితి లోని వారనియు మిగిలిన 45 లోలు క్షణ నిస్తారిస్తారు. క్షణా కాలములో వారికి రు. 100 ం చొప్పున స్టైపండ్ ఇవ్వబడుతుందని, క్షణ షాద్‌నగర్‌లో ఇవ్వబడుతుందని తెలిపారు.

క్షణపు రిపోర్టు చేసికొన్న తర్వాత అభ్యర్థులకు మల్బరీ విత్తనములు ఉచితముగా సరఫరా చేయుటమే గాక ఎస్. సి., ఎ. సి. సహకార సంస్థలనుండి ఆర్థిక సహాయము కల్పించబడుతాయని, వారికుమ్ము చేయబడిన బ్యాంకుల ద్వారా ఋణ సౌకర్యము కల్పించబడుతాయని ఆయన చెప్పారు. భవిష్యత్ లాభాలను వారు సాధించిన ఉత్పత్తి నుండి సేకరించగలరని తెలియజేశారు.

సామాన్యముగా చిన్న కుటుంబములవారు సైతము సంవత్సరమునకు 3 పంటలు రీయవచ్చునని అన్నారు.

అచ్చంపేట తాలూకా పన్నాపూర్ గ్రామ ప్రాంతములో టస్సర్ పరిశ్రమ అభివృద్ధి చేయుటకుగాను 37 మంది పెద్యాలు కులాం వారిని తాత్కాలికంగా ఎంపికచేసి వారికి టస్సర్ పెంపక క్షణ ఇవ్వబడుతుందని, ఈ ప్రాంతమున నల్లమడ్డి చెట్లు అధికంగా యున్నందున టస్సర్ మొకలకు పెంచేందుకు అనువుగా వుంటుందని ఆయన తెలియజేశారు.

కరీంనగర్ జిల్లా

ఎస్. టి.సి.సి. స్పిన్నింగ్ మిల్స్, బసంత్‌నగర్ సిమెంట్స్‌కు 10 క్యూసెక్కుల నీటిని వాడడానికి అవకాశం ఉంటుందని శాసన సభ్యుడు శ్రీ సి. నారాయణ రెడ్డి సలహా ఇచ్చారు.

కమిటీ సభ్యులు శ్రీయుతులు డి. సర్వయ్య, నరసింహారెడ్డి, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, సీనియర్ ఇంజనీరు లదిరరులు కూడా బృందంవెంట ఉన్నారు. (హి. స.)

కాంట్రాక్టు లేబరు వేతనాల హెచ్చింపునకు వినతి

గోదావరిఖని, డిసెంబరు 10:

[illegible] రామగుండం ఎన్.టి.పి.సి.లో [illegible] కార్మికులు [illegible] యుతులు అధ్యక్షత ఇటీవల జరిగిన సమావేశం డిమాండ్ చేసింది.

పైపులూళ్లు, బరియాకార్మికులతో 12 గంటలు పనిచేయించుకుంటూ సరైన గృహ, వైద్య సౌకర్యం కలిపించడం లేదని కాంట్రాక్టర్లు వారిచేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని శ్రీ రఘురాములు ఆరోపించారు.

పండుగసెలవులుఇవ్వాలనీ, కాంట్రాక్టు లేబర్‌కు ప్రభుత్వం నిర్మించినట్లు అమలుపరచాలనీ, రేషన్షాపులో సమ్మకు దినవారీ ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఎన్. టి. పి. సి. ప్రాజెక్టులో భూములు కోల్పోయినవారికి ఉద్యోగాలు ఇవ్వాలనీ, ఆయన కోరారు. కార్మిక నాయకులు శ్రీయుతులు కె. రామకృష్ణారావు, నారాయణభట్ కూడ పాల్గొనారు.

కరీంనగర్ జిల్లాకు పనికి ఆహార పథకం క్రింద 4320 మెట్రిక్ టన్నుల బియ్యం మంజూరు

కరీంనగర్, డిసెంబరు 10:

కరీంనగర్‌జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం లోని గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా పథకాల విషయంలో సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు.

జిల్లా పంచాయతి అధికారి శ్రీ పి. సర్వింగరావు స్వాగతం పలికారు. జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన కరీంపల్లి గ్రామ పంచాయతి సర్పంచ్ శ్రీయుత్ర శంకరయ్యకు జిల్లా కలెక్టర్ శ్రీ శర్మ బహుమతి అందజేశారు.

నూటికి నూరుపాళ్ళు గ్రామ పంచాయతి పన్నులను వసూలు చేసిన సర్పంచులకు చెక్కులు బహూకరించారు.

సర్పంచులు శ్రీ నారాయణరెడ్డి, శ్రీపాంబు భరావు, శ్రీ గోపాల్‌రెడ్డి, శ్రీ రాం కృష్ణారెడ్డి, శ్రీ మల్లారెడ్డి తదితరులు మాట్లాడారు. (హి. స.)

అనంతపురంలో రైతు దినోత్సవసభలో అప్పటి శాసన సభ్యురాలు శ్రీమతి బి. రుక్మిణీదేవి ప్రసంగిస్తున్న దృశ్యము. చిత్రంలో వ్యవసాయ డివ్యూటి డైరెక్టరు శ్రీ యం. బషీర్, డి. పి. ఏ. పి. అడ్మినిస్ట్రేటరు శ్రీ సెబెస్టియన్‌ను చూడవచ్చు.

అనంతపురంజిల్లా

అనంతపురంజిల్లాలో స్టేట్ బాంకు ద్వారా రు. 210 కోట్ల పరపతి

అనంతపురం, డిసెంబరు 10:

అనంతపురం జిల్లాలో గత మార్చి నాటికి 529 స్టేట్ బాంకు శాఖలున్నాయనీ, వీటిలో 84 శాతం గ్రామీణ సెమీ గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయనీ, వ్యవసాయదారులు, కుటీర, గ్రామ, చిన్నతరహా పరిశ్రమలకు, చిన్న వ్యాపారులకు మొత్తం 210 కోట్ల రూపాయలను పంపిణీచేసినట్లు బొంబాయి స్టేట్ బాంకు అప్ ఇండియా కేంద్ర కార్యాలయం డివ్యూటి జనరల్ మేనేజరు శ్రీ కె. బి. సేథ్ చక్కగా తెలియ జేశారు.

ఇలోధిక గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద జిల్లాలోని పన్నాకారు, మధ్యతరగతి రైతులకు రెండుకోట్ల రూపాయలను పంచి పెట్టినట్లు ఆయన తెలిపారు.

ఇటీవల సింగనమల తాలూకా నార్పాలలో బాంకు బ్రాంచిని ప్రారంభిస్తూ ఆయన పై విషయాలు తెలియజేశారు.

బాంకుల నుండి తీసుకొన్న ఋణాలను సక్రమంగా చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద నాలుగు శాతం వడ్డీలో 81 వేల మందికి 3.27 కోట్ల రూపాయలను ఇంత వరకు పంచిపెట్టినట్లు శ్రీ సేథ్ తెలిపారు.

ప్రజాసేవకు అందుబాటులో ఉండే విధంగా బాంకు ప్రాంతీయ కార్యాలయాలను తిరుపతి, విజయవాడ, సికింద్రాబాదు, విశాఖపట్టణంలో నెలకొల్పుతామని ఆయన తెలిపారు. [హి. స.)

యువకవి సమ్మేళనం

కదిరి, డిసెంబరు 10:

కదిరిలో ఇటీవల ఏర్పడ్డ యువ రచయితల సంఘము అనంతపురంజిల్లా లాలూకా పౌరసంబంధ అధికారి శ్రీ ఎస్. బి. అబ్దుల్ ఖాదర్ అధ్యక్షతన కవి సమ్మేళనం జరిపింది. డిగ్రీ కళాశాల ఆంధ్ర భాషోపన్యాసకులు శ్రీ సంజీవప్ప "నేటి సమాజంపై సాహిత్య ప్రభావము" అను అంశముపై ప్రసంగించారు. యువకవులు శ్రీయుతులు క్రిష్ణప్ప, జె. ప్రేమచంద్, ఎస్. పి. ప్రసాద్, భ్యరూప్, నబిశ్రీ, నరసింహయ్య, ఎస్. ఆర్. నాగరాజరావు, డి. బాలచంద్ర కవితలు తమ తమ కవితలను గానం చేశారు.

తెలుగు ఉపన్యాసకులు శ్రీ నరసింహయ్య కవితా సమీక్ష చేశారు. సంఘోద్ధరణ కవితలే వుండడం ప్రశంసనీయమని శ్రీ చిన్నపరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ పి. ముస్తఫా కదిరి యువరచయితల సంఘం గౌరవాధ్యక్షుడుగాను, శ్రీ జె. ప్రేమ్ చంద్ అధ్యక్షుడుగాను వ్యవహరిస్తున్నారు

శింగనమలలో బి. జె. పి. యువమోర్చా

అనంతపురం జిల్లా బి. జె. పి. యువమోర్చా కన్వీనర్ శ్రీ కె. గురుస్వామియాదవ్, రాష్ట్ర జిల్లా, యువజనాయకుల సమక్షంలో శింగనమల తాలూకా బి. జె. పి. యువ మోర్చా కార్యవర్గము ఎన్నికలు జరిపాయి. ఈ క్రింది వారు ఎన్నికయినారు. అధ్యక్షులు: శ్రీ మంది నాగిరెడ్డి ఉపాధ్యక్షులు: ఎం. అదిశేషారెడ్డి, ఎస్. రామకృష్ణారెడ్డి ప్రధానకార్యదర్శి: టి. చిట్టారెడ్డి కార్యదర్శులు: బి. రామచంద్రయ్య, సి. రాంకృష్ణారెడ్డి కోశాధికారి: సిద్ధా నాగభూషణము.

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

అనంతపురం పట్టణశాఖ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌కు ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు. అధ్యక్షులు: శ్రీ కె. శంకరప్రసాదు, ఉపాధ్యక్షులు: శ్రీ కె. నారాయణస్వామి, కార్యదర్శి: శ్రీ కె. పుల్లేశయ్య, సంయుక్త కార్యదర్శులు: శ్రీ కె. వి. కర్ణనయ్య, శ్రీ బి. కె. సుబ్బారాయుడు. శ్రీ టి. ఇదిర్లో మరో 11 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

దూదల, పాడిపంటల ప్రదర్శనం

అనంతపురం జిల్లా హిందూపురం పంచాయితీ సమితి సిరికోలము, జనవరి నెలలో మదిరాలలో సంక్రాంతి దూదల, ఉత్తమ పాడి పశువుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఉత్తమ సంకరజాతి దూదలు ముగ్రహూదం, నేలుజాతి పాడి పశువులు ప్రదర్శనకు తీసుకువచ్చారు.

డా. నరసింహులు నాయుడు ఎ. డి. డా. రామలింగారెడ్డి డా. రామకృష్ణ, పశు వైద్య విస్తరణాధికారి టి. యం. జేమ్సు ప్రదర్శనకు ఉత్తమమైన వాటిని ఎన్నిక చేశారు.

స్థానిక శాసనసభ్యుడు శ్రీ తిప్పేస్వామి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. మధ్య అధికారి డాక్టరు శ్రీనివాసరావు, అసిస్టెంటు డైరెక్టరు పాల్గొన్నారు. డి. పి. ఏ. పి. అసిస్టెంటు డైరెక్టరు డా. నరసింహులు నాయుడు నేటి దూదలే రేపటి అవులు అనేవిషయంపై మాట్లాడారు. రోజుకి 3000 లీటర్లకు పైగా పాలు, హిందూపురం పాల సేకరణ కేంద్రానికి వస్తున్నాయని త్వరలోనే 5 వేల లీటర్ల పాలు సరఫరా జరుగునని ఆశిస్తున్నామని అన్నారు.

ఎన్నిక చేసిన ఉత్తమ దూదలకు, పాడి పశువులకు శాసన సభ్యులు శ్రీ తిప్పేస్వామి బహుమతులను పంచి పెట్టారు.

రైతులకు లక్ష రూపాయల రుణాలు పంపిణీ

శాసనసభ్యుడు శ్రీ యస్. పాంపాంద్ర యుడు ఇటీవల దేవనల్ల గ్రామము బద్రపట్టం పాండ్యపల్లెలో జరిగిన రైతులసమ్మేళనంలో రాయన్నపాటి వ్యవసాయ అభివృద్ధి బాంకు మంజూరు చేసిన రు. 1 లక్ష మంజూరు పత్రాలను 50 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ ఋణాలు బాధ్యతలోకు చేసుకొనటానికి పట్టు పరిశ్రమ అభివృద్ధి చేసుకొనటానికి గొర్రెల పెంపకానికి మంజూరు చేయడం జరిగింది. ఇవి కాక రాయదోటి సహకార కేంద్రబాంకు మంజూరుచేసిన వినియోగదారుల లక్ష్యాలు 15 మంది వికలాంగులకు ఒక్కొక్కరికి రు. 75 పంపిణీ చేయడం జరిగింది.

సమావేశానికి సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ అవుల కొండారెడ్డి అధ్యక్షత వహించారు. డివిజనల్ అధికారి శ్రీ టి. వెంకటమునిరెడ్డి, టి. పి. ఎల్. వో. శ్రీ యం. వెంకటాచలం, సహకార కేంద్ర బాంకు చేవేజరు శ్రీ బషీర్‌ఖాన్ ప్రసంగించారు. తొలుత బి. డి. వో. శ్రీ యు. త్రైరాజు స్వాగతం పలికారు. దేవనల్ల గ్రామ సర్పంచ్ శ్రీ సదాశివరెడ్డి వినతి పత్రం సమర్పించారు. వి. డి. వో. శ్రీ యస్. నారాయణ వందన సమర్పణ గావించారు.

ఎల్లారెడ్డి మీదుగా రైలు మార్గానికి కృషి చేస్తా : బాలగౌడ్ హామీ

ఎల్లారెడ్డి, డిసెంబరు 10:

కేంద్ర రైల్వేమంత్రితో సంప్రదించి ఎల్లారెడ్డి మీదుగా రైల్వేరైలు వచ్చేటట్లు కృషి చేయగలనని రాష్ట్ర లోడ్లు భవనాల సహాయ మంత్రి శ్రీ టి. బాలగౌడ్ ఇక్కడ తెలియజేశారు.

ఎల్లారెడ్డి తాలూకాలోని వివిధ సంఘాల సభ్యులు అయనను సన్మానించిన సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ బస్సుడిపో నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన పక్షంలో ఎల్లారెడ్డి పట్టణంలో బస్‌డిపో నిర్మాణానికి కృషి చేయగలమనీ, తంతి తపాలా విభాగం అధికారులతోమాట్లాడి సబ్ పోస్టాఫీసును హెడ్ పోస్టాఫీసుగా మార్చేటట్లు చూస్తామని శ్రీ బాలగౌడ్ అన్నారు.

తాలూకాలో ప్రజలు పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావాలనీ, గ్రామ పంచాయితీ నిధులు కేవలం లోటే పరిస్థితిలోఉంటే ఆదనంగా మరొక నీళ్లట్యాంక్ నిర్మాణం జరిగేటట్లు చూస్తామని ఆయన అన్నారు.

పోలీసువారి గృహనిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలనీ, బ్యాంకు శాఖలు మరిన్ని కావాలనుకొనే కన్నా ఉన్న బాంకులోనే డబ్బు డిపాజిట్ చేసి తద్వారా లాభాలు పొందాలని మంత్రి సూచించారు. 26 లక్షల రూపాయలు మంజూరు అయిన పోతంగల్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని మంత్రి తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలో పాలకాం భవన నిర్మాణానికి ఎల్లారెడ్డి వట్నూరి మాజీ ఉపాధ్యాయుడు శ్రీ మాధవరావు ఐదుఎకరాల భూమిని 10వేల రూపాయల సగటును విరాళంగా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

సభకు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ ఎల్. కేశవరెడ్డి అధ్యక్షత వహించారు.

పనికి ఆహారపథకం క్రింద నిర్మించిన 14 గుడిసెలను మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వం నుండి తీసుకొనే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హితవు చెప్పారు. కులమత బేధాలు పాటించక అర్హులందరు పిల్లలను పాఠశాలకు పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భవనీ నేత నల్లపటుకు రోడ్డుంగల జిల్లా సరిహద్దు నుండి రోడ్డు జహనాంతాకు అప్పగించాలని ఈ విషయమై అధికారులతో సంప్రదింపగలమని ఆయన తెలిపారు.

గంథాలయోత్సవం

నిజామాబాదుజిల్లా ఎల్లారెడ్డిజిల్లా గ్రంథాలయ సంస్థ శాఖా గ్రంథాలయములో 13 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి.

ప్రారంభము ఆం. ప్ర. గ్రంథాలయ సంఘము నిజామాబాద్‌జిల్లాశాఖ అధ్యక్షుల శ్రీ ఎ. కిష్టమయ్య (గ్రంథాలయ జ్యోతి) వెలిగించారు.

"పుస్తక ప్రదర్శనమును" ఆర్థికమంత్రి శ్రీ జి. రాజారాం ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ టి. బాలాగౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మద్నూర్ శాసనసభ్యులు శ్రీ గంగారాం పాల్గొన్నారు. స్థానిక అధికారులు, అనధికారులు ఈ సమావేశములో పాల్గొన్నారు

ముగింపు సమావేశమునకు వ్యవసాయ ఉపసంచాలకులు శ్రీ నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రంథ పాలకులు శ్రీ ఎ. రాజయ్య నివేదిక చదివారు. శ్రీ శ్రీనివాస్ రావ్, శ్రీ తిమ్మయ్య, శ్రీ శ్రీరాములు తాలూకా కాంగ్రెస్ (ఇ) కార్యదర్శి శ్రీ చేపూరి అంజయ్య పాల్గొన్నారు. స్థానిక పత్రికా ప్రతినిధి శ్రీ పి. లక్ష్మీనారాయణ వందన, సమర్పణ చేశారు.

గుర్తుతెలియని శవం

ఎల్లారెడ్డి, డిశంబరు 9

బాన్సువాడ తాలూకా నిజాంసాగర్ మూడవ దర్వాజావద్ద ఇటీవల గుర్తు తెలియనివ్యక్తి కనుగొన్నట్లు పిట్లం పోలీసులు తెలిపారు.

శవపరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వవైద్యుని వద్దకు తీసుకొని వచ్చారు. పిట్లం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (హి.స.)

రష్యా సైనికజోక్యానికి సన్నాహాలు పూర్తి : వైట్‌హౌస్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 10:

పోలండ్‌లో సైనిక జోక్యానికి అన్ని సన్నాహాలను రష్యాపూర్తి చేసిందని, అయితే ఇంకనూ మాస్కో ఆ దిశగా పూర్తి చేసినే రాలేదని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది.

అమెరికా అధ్యక్షులు శ్రీ కార్టర్ బారీసు భద్రతా మండలిలో సోవిత్ సంప్రదింపుల సమయంలో ఈ ప్రకటన వెలువడింది. నిజంగా సైనిక జోక్యానికి రష్యా దిగనే లేదని వ్యక్తం చేయడం జరిగింది.

నిజామాబాద్ జిల్లా

బస్‌డిపో నిర్మాణానికి కృషి చేయగలమనీ, తంతి తపాలా విభాగం అధికారులతోమాట్లాడి సబ్ పోస్టాఫీసును హెడ్ పోస్టాఫీసుగా మార్చేటట్లు చూస్తామని శ్రీ బాలగౌడ్ అన్నారు.

తాలూకాలో ప్రజలు పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావాలనీ, గ్రామ పంచాయితీ నిధులు కేవలం లోటే పరిస్థితిలోఉంటే ఆదనంగా మరొక నీళ్లట్యాంక్ నిర్మ

కర్నూలు జిల్లా

అహోబిలంలో లక్ష కుంకుమార్చన

కర్నూలు, డిసెంబరు 10 : అహోబిలం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం మేనేజరు శ్రీ ఆర్. లక్ష్మీనారాయణ క్రింది విధంగా తెల్పుతున్నారు.

"శ్రీ అహోబిలం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి అష్ట తులసీ కుంకుమార్చన మహోత్సవాలు డిసెంబరు 7 వరకు ఏర్పాటు చేయబడి వున్నవని, పై అర్చనా మహోత్సవాలలో పాల్గొనడానికి భక్తులు రు. 20 ద్వార అర్చనా టిక్కెట్టును కొని అర్చనలు చేయించుకోవలసిందని చెప్పారు."

బట్టల దుకాణాదారుల సంఘం

కర్నూలు పట్టణ బట్టల దుకాణదారుల సర్వసభ్య సమావేశం శ్రీ గుంటా లక్ష్మీధర సభ్య అధ్యక్షతన స్థానిక శ్రీ సత్యకాయ భవన్‌లో సమావేశమై క్రింద తీర్మానిస్తూ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ యు. ఎల్. సిద్దిన్, ఉపాధ్యక్షుడు శ్రీ సి. భక్తవత్సలు, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. పి. స్వాములు, సహాయ కార్యదర్శి శ్రీ ఎం. రామకృష్ణయ్య, కోశాధికారి, శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు.

తురగతుల బహిష్కరణ

కర్నూలు జిల్లా మద్దికెరలో గ్రామీణ ప్రాథమిక పాఠశాలలు ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు బాలికల ఎనతి గృహం కొరకు మద్దికెర విభాగము లక్షభారత విద్యార్థి సమాన్య పిలుపు మేరకు తరగతులను బహిష్కరించి ప్రదర్శన గావించిరి. సి.ఐ.టి.యు. ఎస్ వారు మద్దతుపై క్రియుటలు జె. సీతారాయుడు, జి. శ్యామసుందర్, జి. విజయకుమార్, కె. సూర్యనారాయణ, బి. నరసింహయ్య కల్యాణలో తరగతుల బహిష్కరణ జరిపారు.

నోటీకరణ

కర్నూలు జిల్లా గోళ్ళపాడు గ్రామంలో [illegible] ఉన్నారు. డివిజనల్ ఇంజనీరు [illegible] ఆదోని, ప్రారంభోత్సవం చేశారు. [illegible] పథకం క్రింద 12 గ్రామాలకు [illegible] సౌకర్యం కలిగించిందని ఆయన తెలిపారు.

అదోని తాలూకాలో రోడ్ల నిర్మాణానికి రు. 10 లక్షలు

ఆదోని, డిసెంబరు 10: అదోని తాలూకాలో రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు కర్నూలు జిల్లా రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ రాజా రావు మోహన్ రావు తెలియ చేశారు.

కౌసిగి మీతుగా తుంగభద్ర, హల్వి రోడ్డు నిర్మాణం, బదినేహాళు, కుంటనహాళు రోడ్డు మరమ్మత్తులకు, కడుమూరు, పత్తికొండ సమితిలో రోడ్ల నిర్మాణానికి ఈ నిధులను వినియోగిస్తున్నట్లు అయన విలేకరులకు చెప్పారు.

ఆదోని వారు బిడ్జి నిర్మాణం కూడా చురుకుగా జరుగుతున్నదని, జనవరి 1981 నాటికి ఈ బిడ్జి నిర్మాణం పూర్తి కాగలదని ఆయన చెప్పారు. [హి. వ.]

అదోని డివిజన్‌లో రబీ కాలానికి రుణాలు

ఆదోని డివిజన్‌లో రబీ పంటకు స్వల్ప కాలిక రుణాలుగా మూడు లక్షల రూపాయలు పేరాయంపేటకు వ్యవసాయశాఖ సబ్సిడీ డైరెక్టర్ శ్రీ వెంకటస్వామి తెలిపారు.

ఈ తాలూకాలో కందిపప్పు రుణాలు 550 హెక్టారుల భూమికి ఎంపిక చేసుకుని కంది పంట అధిక దిగుబడికోసం చుట్టూ తీసుకొంటున్నట్లు, అయన చెప్పారు.

రబీ పంటకాలంలో ఆదోని డివిజన్‌లో 15 వందల హెక్టార్లకు పేరిలకు పరిక్షణం జరుపుతున్నట్లు, లుంగ భద్ర దిగువ రాయపి ప్రాంత పైప్రదేశ బొన్నె, నజ్జ, మొక్కజొన్న, గోధుమ పంటలపై 70 ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

పరూరిక వ్యవసాయ బావుల క్రింద ఈ డివిజన్‌లో 93 ఎకరాలలో ఉల్లిపాయ నారుమడి పంటలు, కాయగూరలు ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేస్తామని, ఒక్కొక్క క్షేత్రానికి రెండువందల రూపాయల చొప్పున మరికొన్ని ఏర్పాటులు, నిధులు, సస్య రక్షణ మందులు ఉచితంగా అందిస్తామని అయన చెప్పారు. [హి. వ.]

వ్యవసాయ మార్కెట్టు నిర్మాణానికి నిధులు మంజూరు

ఆదోని తాలూకా యెమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్టుయార్డులో 34 గోదాములు, నీటి సౌకర్యం ప్లాట్‌ఫారంలు రోడ్లు నిర్మించుటకుగాను రైతులు ధాన్యాన్ని నిలువ ఉంచుటకు దాదాపు ఒక వెయ్యి గోదాములు నిర్మాణానికి, పశు యార్డులో నిర్మించిన 12 గోదాములకు పైకప్పు వేయటానికి పరిపాలనా పరమైన అనుమతి లభించింది. మార్కెట్ కమిటీవారు చేయు పనులకు అవసరమైన ఎర్రమట్టి కొరకు 28 సైటులకు పెంచింది. 14 సైటులను కొనుగోలుదారు, 14 సైటులు అమ్మకందారు సంతకాలని భరిస్తారు. [హి. వ.]

నంద్యాలలో అఖిలభారత విద్యార్థి సమాన్య పిలుపు

నంద్యాల పట్టణ బట్టల దుకాణదారుల సర్వసభ్య సమావేశం శ్రీ గుంటా లక్ష్మీధర సభ్య అధ్యక్షతన స్థానిక శ్రీ సత్యకాయ భవన్‌లో సమావేశమై క్రింద తీర్మానిస్తూ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ యు. ఎల్. సిద్దిన్, ఉపాధ్యక్షుడు శ్రీ సి. భక్తవత్సలు, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. పి. స్వాములు, సహాయ కార్యదర్శి శ్రీ ఎం. రామకృష్ణయ్య, కోశాధికారి, శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు.

తురగతుల బహిష్కరణ

కర్నూలు జిల్లా మద్దికెరలో గ్రామీణ ప్రాథమిక పాఠశాలలు ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు బాలికల ఎనతి గృహం కొరకు మద్దికెర విభాగము లక్షభారత విద్యార్థి సమాన్య పిలుపు మేరకు తరగతులను బహిష్కరించి ప్రదర్శన గావించిరి. సి.ఐ.టి.యు. ఎస్ వారు మద్దతుపై క్రియుటలు జె. సీతారాయుడు, జి. శ్యామసుందర్, జి. విజయకుమార్, కె. సూర్యనారాయణ, బి. నరసింహయ్య కల్యాణలో తరగతుల బహిష్కరణ జరిపారు.

పీడ్కోలు

కర్నూలు జిల్లా డోన్ పట్టణంలో యూనియన్ డిపో మేనేజర్ శ్రీ కాసా సూర నారాయణ బదిలీ అయినందున వారి గౌరవార్థం మైన్ రోడు శ్రీ డి. పి. రామయ్య, యూనియన్ క్లబ్ ఆవరణంలో క్రియుతులు ఏ. ప్రభాకరరెడ్డి అధ్యక్షతన పీడ్కోలు సభ జరిగింది. క్రియుతులు షేక్ మెహిద్దీన్ రామమోహనరావు, శ్రీ సూర్యనారాయణ సేవలను ప్రశంసించారు. శ్రీ సూర్యనారాయణ సభ్యులు తమ పట్ల చూపిన ప్రేమ ఆదరాభిమానములకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ బాలయ్య వందన సమర్పణ చేశారు.

అదోని తాలూకాలో రోడ్ల నిర్మాణానికి రు. 10 లక్షలు

ఆదోని, డిసెంబరు 10: అదోని తాలూకాలో రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు కర్నూలు జిల్లా రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ రాజా రావు మోహన్ రావు తెలియ చేశారు.

కౌసిగి మీతుగా తుంగభద్ర, హల్వి రోడ్డు నిర్మాణం, బదినేహాళు, కుంటనహాళు రోడ్డు మరమ్మత్తులకు, కడుమూరు, పత్తికొండ సమితిలో రోడ్ల నిర్మాణానికి ఈ నిధులను వినియోగిస్తున్నట్లు అయన విలేకరులకు చెప్పారు.

ఆదోని వారు బిడ్జి నిర్మాణం కూడా చురుకుగా జరుగుతున్నదని, జనవరి 1981 నాటికి ఈ బిడ్జి నిర్మాణం పూర్తి కాగలదని ఆయన చెప్పారు. [హి. వ.]

అదోని డివిజన్‌లో రబీ కాలానికి రుణాలు

ఆదోని డివిజన్‌లో రబీ పంటకు స్వల్ప కాలిక రుణాలుగా మూడు లక్షల రూపాయలు పేరాయంపేటకు వ్యవసాయశాఖ సబ్సిడీ డైరెక్టర్ శ్రీ వెంకటస్వామి తెలిపారు.

ఈ తాలూకాలో కందిపప్పు రుణాలు 550 హెక్టారుల భూమికి ఎంపిక చేసుకుని కంది పంట అధిక దిగుబడికోసం చుట్టూ తీసుకొంటున్నట్లు, అయన చెప్పారు.

రబీ పంటకాలంలో ఆదోని డివిజన్‌లో 15 వందల హెక్టార్లకు పేరిలకు పరిక్షణం జరుపుతున్నట్లు, లుంగ భద్ర దిగువ రాయపి ప్రాంత పైప్రదేశ బొన్నె, నజ్జ, మొక్కజొన్న, గోధుమ పంటలపై 70 ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

పరూరిక వ్యవసాయ బావుల క్రింద ఈ డివిజన్‌లో 93 ఎకరాలలో ఉల్లిపాయ నారుమడి పంటలు, కాయగూరలు ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేస్తామని, ఒక్కొక్క క్షేత్రానికి రెండువందల రూపాయల చొప్పున మరికొన్ని ఏర్పాటులు, నిధులు, సస్య రక్షణ మందులు ఉచితంగా అందిస్తామని అయన చెప్పారు. [హి. వ.]

వ్యవసాయ మార్కెట్టు నిర్మాణానికి నిధులు మంజూరు

ఆదోని తాలూకా యెమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్టుయార్డులో 34 గోదాములు, నీటి సౌకర్యం ప్లాట్‌ఫారంలు రోడ్లు నిర్మించుటకుగాను రైతులు ధాన్యాన్ని నిలువ ఉంచుటకు దాదాపు ఒక వెయ్యి గోదాములు నిర్మాణానికి, పశు యార్డులో నిర్మించిన 12 గోదాములకు పైకప్పు వేయటానికి పరిపాలనా పరమైన అనుమతి లభించింది. మార్కెట్ కమిటీవారు చేయు పనులకు అవసరమైన ఎర్రమట్టి కొరకు 28 సైటులకు పెంచింది. 14 సైటులను కొనుగోలుదారు, 14 సైటులు అమ్మకందారు సంతకాలని భరిస్తారు. [హి. వ.]

ఎ.ఐ.సి.సి. సమావేశంలో శ్రీ వసంతరావ్ పాటిల్, శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీమతి ఇందిరాగాంధి.

"భారత్‌కు శ్రీమతి గాంధి నాయకత్వమే సరయినది"

లండన్, డిసెంబరు 10 : దేశానికి అన్ని విధాల తగిన నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధియేనని ప్రముఖ బ్రిటిష్ పత్రికా రచయిత శ్రీ పీటర్‌జే 'ది సెన్స్'లో వ్రాశాడు. తమకున ఇదివరలో అమెరికాలో బ్రిటిష్ రాయబారిగా వున్నారు. ఆరేండ్ల అనంతరం భారత్ సందర్శించి ఈ అభిప్రాయానికి వచ్చారు. దేశంలో ఏవో సంక్షోభాలు గొడవ పొగుతున్నప్పటికీ రెండు గొప్ప సత్కార్యాలు భారత్‌కు కలవని అయన తెలిపారు. ఇంత ఇలా వివరించారు :

"భారత్‌కు అపారమయిన సహజ సంపదలున్నాయి. శ్రీమతిగాంధి సమర్థవంతమైన నాయకత్వం వారికున్నది. దేశ జక్తికు ఆమె ప్రతిబింబం. ఇతరులకంటె ఆమెపైనంతో ఎక్కువగా తన పజలను దేశ పరిస్థితిని అవగాహన చేసుకున్నారు. కుమారుని గోల్పోయింది. ఇక ఏం చేయాలో తెలుసు. భయపడేమనిషి కాదు. ఇంతకూ దేశ ప్రజలు శ్రీమతిగాంధి ఏంచేస్తారో ఏం చెయ్యాలో అడగుతున్నారు.

ప్రజాస్వామ్యమే దేశానికి అరయిన వ్యవస్థగా ఆమె గుర్తించారు. అయితే అది విజయవంతంగా పని చేయడంలో గల చిక్కులు కూడా తెలుసు. మెరార్జీ ప్రభుత్వం అంతుమునుపు నిర్మించబడివున్న ఆర్థికాభివృద్ధి వ్యవస్థను విచ్ఛిన్నం చేసినట్లు శ్రీమతి గాంధి పేర్కొనుచేశారు. ఇక పోతే అస్సాంస్టాన్‌లో ఏర్పడ్డ పట్ల ఆమె తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. అగ్రరాజ్యాల మధ్య పోటీ ఉపద్రవానికి ప్రమాద కరమని ఆమె భావం. అయితే హిందూమహాసముద్రంలో స్థావరాలు సంపాదించుకోవడానికి అమెరికా ప్రయత్నించడాన్ని ఆమె విమర్శిస్తున్నారు.

అస్సాంస్టాన్ సంఘటనలకు బ్రెజ్నెవ్ భారత్ అగమనానికి సంబంధం లేదని ఆమె స్పష్టంగా చెప్పుతున్నారు. అమెరికా భారత్ సంబంధాలు సవ్యంగాలేనందుకు ఆమె విచారిస్తున్నారు. రీగన్ వైఖరి ఎలా వుంటుందో అని ఎదురు చూస్తున్నారు.

భారత్ చమురుకోసం దిగుమతులపై ఆధారపడడంవల్ల ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో అస్థిరత పట్ల ఎంతో ఆందోళన చెందుతున్నారు. బ్రిటన్‌లో సంబంధాలు బాగానే వున్నాయని ఆమె సంతృప్తి చెందారు. చార్లెస్ యువరాజు రాకను ఆమె ప్రస్తావించారు.

తనపై పార్టీ మరీ ఎక్కువగా ఆధారపడడంవల్ల ఆమె విమర్శిస్తున్నారు. పరిశీలనా విజయానికి గర్వపడుతూ ఏదయినా లోపం జరిగితేమాత్రం తనను నిందించడం ఆమెకు సంతృప్తి నివ్వడం లేదు. పరిపక్వాలు మహాత్మాగాంధి ప్రభోధాలను విస్మరించాయని ఆమె నోక్కివక్కాణిస్తూ వుంటారు. స్వేచ్ఛా—బాధ్యత హక్కులు విధులు గురించి సమస్థాయిలో చూడాలని శ్రీమతిగాంధి భావం.

ఉన్నత ప్రమాణం గల సంపాదకులు ముఖ్యంగా రాష్ట్రనేతలు ప్రభుత్వంలో చేరాలని వారికి చారిత్రంతగా అధికారాలు ఇవ్వాలని ఆమె అభిప్రాయం. కేవలం రాజకీయవాటులు, సాధారణ పరిజ్ఞానం గలవారు ఆమె మంత్రివర్గంలో చేరాలన్న విమర్శను ఆమె నిరాకరిస్తున్నారు.

ప్రపంచనాయకులు అంతరంగిక రాజకీయ ఆర్థిక సమస్యలతోనే సతమతమవుతూ ప్రపంచ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె వ్యథ చెందుతున్నారు.

ఏమయినా శ్రీమతిగాంధి ప్రశ్నించ వీలు లేని సమర్థతగల నాయకురాలు. ఇదే భారత్‌కు తరిమి దేశానికు గల వ్యత్యాసం.

ఫిల్మ్ పరిశ్రమ ప్రముఖుల ఇండ్లపై దాడులు

బొంబాయి, డిసెంబరు 9: హిందీ చలన చిత్ర రంగ ప్రముఖులు పలువురి నివాసాలు, కార్యాలయాలపై అదాయ పన్నుశాఖ నిఘా విభాగం వారు మంగళవారం వాడు హటాత్తుగా దాడులు జరిపారు.

అనేక నివాసాల్లో, కార్యాలయాల్లో లాకర్లు, బీరువాలు సీలు చేసినట్లు అధికారులు చెప్పారు. కొన్ని ఫిల్మ్ లాబొరేటరీలపై కూడా దాడి జరిగింది. ఇంకుకు ప్రింటు వివరాలు వెల్లడి కాలేదు.

విడాకులపై త్వరలో సమగ్ర బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 10: ప్రభుత్వం విడాకులకు సంబంధించి ఒక సమగ్ర బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నదని న్యాయమంత్రి శ్రీ పి. శివశంకర్ రాజ్యసభలో తెలిపారు.

లా కమిషన్ తన 1971 నివేదికలో హిందూ వివాహ చట్టంలో ఒక కొత్త సెక్షన్ పొందుపర్చాలని సిఫార్సు చేసిందని శ్రీ శివశంకర్ జా (జనతా) ప్రశ్నకు మంత్రి సమాధాన మిచ్చారు.

భార్యాభర్తలలో ఏ పక్షమైనా సరే తప్పని ఉండడం అసాధ్యమని భావిస్తే, విడాకులకై పిటిషన్ పెట్టుకొనే అవకాశం వున్నది. కాని పిటిషన్ పెట్టుబోయే ముందు మూడు సంవత్సరాలపాటు వేరుగా ఉండేటట్లు కోర్టు విడాకులకు అనుమతి ఇస్తుంది. ఒకవేళ భార్య ప్రతివాది అయిన పక్షంలో కోర్టు అన్ని పరిస్థితులను పరిశీలించాలనీ, ఒక వేళ విడాకుల తర్వాత ఆమె తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడేటట్లయితే విడాకులు ఇవ్వరాదని కూడా కమిషన్ మరో సిఫార్సు చేసిందని అయన తెలిపారు.

మైనరు పిల్లలు, వికలాంగులు, విధవలైన కుమార్తెలు ఉంటే వారి (శేషపు) రక్షణకు కూడా కొన్ని కట్టుదిట్టాలుచేశారు.

ఈ రెండు సిఫార్సుల ఆధారంగా బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు అయన తెలిపారు.

వివాహం మంజూరు, తర్వాత కూడా పరస్పరం సమస్య తలెత్తితే విడాకులకు అవకాశం కల్పించేటట్లు బిల్లులో కీలు కల్పించాలని జేగజీవనరామ్ (కాంగ్రెస్ ఐ) చేసిన సూచనను పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రస్తుతం విడాకుల చట్టం కేవలం హిందువులకు మాత్రమే వర్తిస్తుందనీ, అన్ని మతాలకు వర్తించేటట్లుగా సాధారణ సివిల్ కోడ్‌ను రూపొందించాలనీ, చట్టరీత్యా అందరూ సమానులేనని డాక్టరు భాయి మహావీర్ (బి. జె. పి) అన్నారు.

పరకట్టు నిషేధచట్ట సవరణబిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 10: దేశంలో పరకట్టు దురాచారం మరాలా మరణాల సంఖ్య హెచ్చుతున్నందున పరకట్టు నిషేధచట్టాన్ని సమర్థవంతంగా అమలుపరచడానికి విడిగా బిల్లును ప్రవేశపెట్టబోతామని న్యాయశాఖామంత్రి శ్రీ పి. శివశంకర్ రాజ్యసభలో వెల్లడించారు.

వివాహానికి ముందు లేదా తరువాత పరకట్టం అడిగితే అది ఆధారంగా విడాకులు మంజూరు చేయాలని (శ్రీ శివశంకర్ జా, బేగం హబీబ్ హబీబుల్లా చేసిన సూచన పరిశీలించబడినదిగా మంత్రి వర్ణించారు.

శ్రీ భాయి మహావీర్‌కు సమాధానమిస్తూ, దేశానికి ఒకే సివిల్ కోడ్ రూపొందించడంలో భిన్న వర్గాలవారు సమ్మతించవలసి ఉంటుందనీ, అది సిద్ధించకపోతే ఒకే సివిల్ కోడ్ ప్రవేశపెట్టడం సాధ్యపడదని చెప్పారు.

చరణ్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు సమన్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 10: దురుద్దేశ్యంతో తనకు ప్రాసిక్యూట్ చేసినట్లు లాయర్లు, ఢిల్లీ పోలీస్ కమిషనర్ శ్రీ పి. ఎస్. కింబర్ తాలు చేసిన కేసులో ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు మాజీ ప్రధాని శ్రీ చరణ్‌సింగ్‌కు, మరో ఇద్దరు ప్రముఖులకు సమన్లు జారీ చేసింది.

శ్రీ చరణ్‌సింగ్, కేంద్ర ఎన్నికల కోర్టు సభ్యులు శ్రీ ఆర్. పి. మిశ్రా, సి. బి. ఐ. లో డి. ఎస్. పి. శ్రీ లవినాష్ చందర్‌పై పరిల్లు రూపాయల నష్టపరిహారానికి శ్రీ కింబర్ దావా వేశారు.

శ్రీ చరణ్‌సింగ్ హోం మంత్రిగా వున్నప్పుడు తన్నపై కక్ష సాధించడానికి కింబర్ కార్యకర్తలో తనను ఇరికించారని, శ్రీ మిశ్రా, శ్రీ చందర్ ఇందుకు తోడ్పడ్డారని శ్రీ కింబర్ వాదన.

విజయవాడలో బస్సు సర్వీసులకు అంతరాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, డిసెంబరు 10: ప్రయివేటు సిటీ బస్సు సిబ్బంది లో. టి. సి. సిబ్బంది మధ్య ఘర్షణ జరగడంతో ఇక్కడ ఉదయం 11 గంటల సమయి అన్ని రకాల సిటీ బస్సు సర్వీసులు, రూట్ బస్సు సర్వీసులు ఎక్కడివక్కడ నిలిచి పోయాయి. శ్రీ సెంటర్ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఇద్దరి మధ్య ఘర్షణ ప్రారంభమై, చివరకు అటు ఇటు కొందరు గాయపడడంతో పరిస్థితి ఉద్రిక్తమైంది.

వారిపై చర్య తీసుకోవాలని వారు పట్టుబట్టి బస్సులను ఆపివేశారు. ఈ బస్సుస్టాండ్‌కు వాయు వైపులా అన్ని రకాల బస్సులు నిలిచిపోయి ఉన్నాయి.

కొన్ని ఇతర ప్రాంతాల బస్సులు వూరు బయట నుంచి వెనక్కువెళ్లిపోయే ఏర్పాట్లు చేయబడ్డాయి.

అటు సిటీ బస్సులు, ఇటు రూట్‌బస్సులు ఆగిపోవడంతో వేలాది ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం ఏర్పడింది.

క్రయిమ్ డి. ఎస్. పి. శ్రీ సత్యనారాయణ తూనిల్‌దారు శ్రీ వెంకటేశ్వరరావు ఉభయవర్గాల మధ్య రాజీ కుదుర్చడానికి చేసిన ప్రయత్నాలు సాయంత్రంవరకు ఫలించ లేదు.

సాయుధ పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

చివరకు ప్రకాశం, ఎల్.టి.సి. ఉద్యోగులు అందరి ఏకీకృత అన్ని సిటీ సర్వీసులను జాతీయంచేయాలనేటట్టుబట్టి కూర్చున్నారు.

మాస్కోలో 300 సార్లు 'రామాయణ' ప్రదర్శన

మాస్కో, డిసెంబరు 10: భారతీయులకు మరియు పర్యటకులకు రామాయణ గాథను ఇక్కడ బాలే థియేటర్‌లో నాటకరూపంగా గత 20 సంవత్సరాలుగా ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికి 300 సార్లు ఇది ప్రదర్శించబడింది. కేంద్ర రెవిన్యూ వాలంటీర్లు, దీని చూసారు. నాటకంలో పాల్గొన్న కళాకారులకు 1979 నవంబర్‌లో నెహ్రూ బహుమతి లభించింది.

నేడే చూడండి! నేడే చూడండి!
నేడు 3 ఆటలు 2—30 6—00 9—00
అలంకార్‌లో— 2—00 6—00 9—00
శ్రీదేవిలో— 2—30 6—30 9—30
చూడండి
కథానాయకుడు
మహనీయుడు
ప్రభాత్ 35 ఎం.ఎం.
ఎ/సి— హైదరాబాద్
అలంకార్ సికింద్రాబాద్
శ్రీదేవి ఎ/సి—చిలకలగూడ
శోభన బాలానగర్
కాకతీయ 70 ఎం.ఎం. ఎ/సి— నల్లగొండ
సుందర్ ఖమ్మం
వెంకటేశ్వర కరీంనగర్
చిట్టి నుండి శ్రీనివాస మంచిర్యాల
ఆధ్యాత్మిక బుకింగ్:— ప్రభాత్ లో రోజూ ఉ. 11 నుండి
మిగతా థియేటర్‌లలో రోజూ ఉ. 11 నుండి
సా. 4 నుండి 5 గంటల వరకు కలదు

డిసెంబర్ 12 విడుదల
తదుపరి చిత్రం
నవతా కంబైన్స్ వారి
రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి
ఎన్ టి ఆర్
నిర్మాత: తారాచంద్ బర్జాత్యా
దర్శకత్వం: కె. విశ్వనాథ్
అల్లరి బావ
నిర్మాత: యమ. బాలకృష్ణ
దర్శకత్వం: వి. సాంబశివరావు

ఎలక్ట్రా
ట్రాన్సిస్టర్లు కొనండి!
అమూల్యఅవకాశం!
19-30 నుండి
15-181 వరకు మాత్రమే!
కొన్నవారికి ప్రతి ఎలక్ట్రా ట్రాన్సిస్టర్ తో బాటు ఒక బహుమతి కూపన!
మహా శివరాత్రి నాడేర్రా!
గెల్చినవారికి
జార్జ్ మోపెడ్ మోటారు సైకిళ్ళు, స్కూటర్లు మరియు ఇంకెన్నో బహుమతులు తీసుకోండి!
నేడే మీనమండలంలోని ఎలక్ట్రా డీలర్‌ని సంప్రదించండి!
Filmnagar

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 36992, 35867

రాష్ట్రానికి గోధుమ, కిరోసిన్, డీసెల్ పాతకోటాలపునరుద్ధరణకు కేంద్రం సుముఖత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 10: రాష్ట్రానికి గోధుమ, గోధుమఉత్పత్తులు, కిరోసిన్, డీసెల్ పాత కోటాలు పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత తెలిపినట్లు పౌరసరఫరా, కార్మిక శాఖల మంత్రి శ్రీ జి. వెంకటస్వామి సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలిపారు.

శ్రీ వెంకటస్వామి ఇటీవల న్యూఢిల్లీ వెళ్లినప్పుడు, కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ రావు బిరేంద్రసింగ్‌ను, కేంద్ర పౌరసరఫరా మంత్రి శ్రీ పి. సి. శుక్లాను, పెట్రోలియం మంత్రి శ్రీ పి. సి. సేథీని కల్సుకొని రాష్ట్రానికి సరాలు గురించి చర్చించారు.

రాష్ట్రానికి నెలకు 16 వేల టన్నుల గోధుమ, గోధుమ ఉత్పత్తుల కోటా వుండగా దానికి 8500 టన్నులకు తగ్గించడం జరిగింది. పాత కోటా పునరుద్ధరించడానికి చర్యలు గైకొనవలసిన కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ హామీ యిచ్చినట్లు శ్రీ వెంకటస్వామి వెల్లడించారు. రాష్ట్రంలో గోధుమ వాడుదారులు ఎక్కువగా వున్నారని, శ్రీ వెంకటస్వామి కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో ప్రజలకు, ఉస్కుత్త పాక్టరీలు, బేకరీలకు గోధుమ సరఫరాకై గైకొన్న చర్యల పట్ల కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తపరచారని శ్రీ వెంకటస్వామి అన్నారు.

రాష్ట్రానికి వంటనూనె కోటా ఇంత ఉనికి కూడా కేంద్ర ప్రభుత్వం పెంచాలియ్యలని శ్రీ వెంకటస్వామి చెప్పారు. రాష్ట్రంలో పౌరసరఫరాల వ్యవస్థ నూనెగింజల సేకరణ గురించి కేంద్రమంత్రి కొన్ని సూచనలు చేశారని శ్రీ వెంకటస్వామి చెప్పారు.

ఇప్పుడు రాష్ట్రానికి కేటాయించబడుతున్న వంటనూనె ముఖ్యంగా రేషన్ ఆయిల్, పేద్ద స్థాయిలోనే కుంభకోణం జరుగుతున్నదని మంత్రి అంగీకరించారు. ఇదంతా, పట్టణాల్లో అమలవుతూ లేనిచోట్ల వంటనూనె సేకరించడానికి కిరోసిన్ లైసెన్సులు అధికారాలు యిస్తున్నట్లు మంత్రి తెలియచేశారు.

రాష్ట్రానికి డీసెల్ కోటా అప్పుడే పెంచడం జరిగినదని, భవిష్యత్తులో సరిస్థితి మరింత మెరుగు కాగలదని శ్రీ వెంకటస్వామి పేర్కొన్నారు. పేద్ద పట్టణాల్లో కొన్ని రకాల ఇతర వాహనాలు డీసెల్, పెట్రోలు గాక కిరోసిన్ వాడుతున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని, కిరోసిన్ దుర్వినియోగం జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

రాష్ట్రానికి కిరోసిన్ కోటాయింపు కూడా పెరగగలదని శ్రీ వెంకటస్వామి ఆశాభావం వెలిబుచ్చారు. ప్రస్తుతం నెలకు అవసరం 43 వేల కిలో లీటర్లు కాగా, 30 వేల కిలోలీటర్లు మాత్రం సప్లయి అవుతున్నది. త్వరలో కోటా పెరగగలదని, ఆయన అన్నారు. కిరోసిన్ డీసెల్‌లో కల్తీ కుంటా చర్యలు తీసుకోవలసిందని కలెక్టర్లకు ఆదేశాలు పంపినట్లు మంత్రి వెల్లడించారు.

బల్లారు 20 చోట్ల పౌరసరఫరా నిల్వలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. బిల్లాల్లో పోలీసుల్ని భద్రత అందుకు పౌరసరఫరాశాఖ ఉద్యోగులతో కలసి శ్రీ వెంకటస్వామి ఆదివారం 15వ జిల్లా విశాఖపట్నం, 16 తేదీలలో కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో ఆయా ప్రాంతాల కలెక్టర్లతో సమావేశాలు జరిపి చర్చిస్తారు.